

16వ పేజీలో...

## ఆరోగ్యకర జీవనయానికి యోగ ఎంతో ఉపయోగరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 22, జూన్ 2025 | 16 పేజీలు


## వరంగల్‌లో.. హైడ్రామా

- బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు
- సుదీర్ఘ విచారణ తర్వాత షరతులతో కూడిన బెయిల్
- బెయిల్ రావడంతో పార్టీ శ్రేణుల్లో సంబురాలు

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

**వరంగల్ క్రైం జూన్ 21 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు శుక్రవారం రాత్రి పోలీసులు నడిపిన నాటకీయా పరిసనామాల మధ్య ముగిసింది. బిఆరెస్ పార్టీ ముఖ్య నేతలు పార్టీ న్యాయవాదుల కృషి ఎట్టకేలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ కాజీపేట రైల్వే కోర్టు మంజూరు చేసింది. తోలుత జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసినకోర్టు ముందు కౌశిక్ రెడ్డి తరుపున న్యాయవాదులు వాద ప్రతివాదనలు





2 లో..



16 లో..

## అభివృద్ధి, సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

***బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 21.***

పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష     ్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3 కోట్ల 25

## యోగాతో.. సంపూర్ణ ఆరోగ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో కళాశాలలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో యోగా డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పలు రకాల ఒత్తిళ్లతో జీవితం గడుపుతున్నారని దీని నుంచి బయటపడాలంటే ప్రతి రోజూ కచ్చితంగా యోగా చేయాలని తెలిపారు. దీని వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా డే
- పాల్గొన్న విద్యార్థులు, పలువురు ప్రముఖులు



వివరాలు లోపలి పేజీల్లో..

## ఉమ్మడి వరంగల్లో కొనసాగిన హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి..)

వినిపించి వినిపించిన షరతులతో కూడిన బెయిల్ సాధించారు. గతంలో హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన క్వారీ యజమాని కట్టా మనోజ్ రెడ్డిని యాభై లక్షలు డిమాండ్ చేశారనే ఫిర్యాదు మేరకు వరంగల్ సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యేపై ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్పోర్టులో అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. అరెస్టు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులు భారీగా పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీ బందోబస్తు నడుమ పాడి కౌశిక్ రెడ్డిని ఎంజీఎంలో వైద్య చికిత్సల అనంతరం కాజీపేట రైల్వే స్టేషన్ లో హాజరు పరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చారు. కోర్టు నుంచి బయటికి వచ్చిన ఎమ్మెల్యే పాడి ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి నినాధాలు చేశారు. అక్రమ కేసులు బిఆరెస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, దాస్యం వినయ్ భాస్కర్, ఏనుగుల రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం పాలన విఫలం పై ప్రశ్నిస్తున్న కౌశిక్ రెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు కేసులు కొత్తేం కాదని అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కౌశిక్ పై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. గత నెలలో కేసు పెట్టి సాక్ష్యాలు లేకపోవడంతో ఇన్ని రోజులు కాలయాపన చేశారని విమర్శించారు. కేసుపెట్టిన వ్యక్తిపై అనేక ఆరోపణలు ఉన్నాయని, దేవంత్ రెడ్డి స్థాయిలో ఒత్తిడి తెచ్చి కౌశిక్ రెడ్డి ని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. బెయిల్ రాకుండా ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసి జైలుకు పంపాలని చూసినా నాయాస్థానం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని రాష్ట్రంలో పాలన విఫలం అయ్యిందని దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. లోకల్ బాడీ ఎన్నికల కోసమే నేతలను అరెస్ట్ చేశారని తప్పుడు కేసులను ఎత్తివేయ కుంటే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించు కుంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ లో ఎమ్మెల్యేలు మంత్రులు ఎవరికి వారు దోచుకు తింటున్నది జనాలకు అర్థం కాకుండా అక్రమ కేసుల గిడవలు సృష్టిస్తున్నారని అన్నారు. పర్సంటేజీల సర్కార్ బెయిల్ మంజూరు అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎవరికి అన్యాయం చేయలేదని, నా వైపు న్యాయం ఉండడంతి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిందని అన్నారు. త్వరలో వరంగల్ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అక్రమాలను భయటపెడు తానని హెచ్చరించారు. కక్షపూరిత కేసులు మోస పూరిత, కుట్రలకు కుతంత్రాలకు పాల్పడితే కాంగ్రెస్ తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. 308(2), 308(4), 352 కింద కేసు నమోదైన అక్రమ కేసులు బేషరతుగా తొలగించాలని పోలీసులను డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాల సీజ్ కేసులో పరారీ లో ఉన్న ఇద్దరు నింధితులు ,

*సూర్యాపేట జూన్ 21 ప్రభాతవార్త:*




పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఏ 1, ఏ 6 ఇద్దరినీ ఈరోజు అదుపులోకి తీసుకొని నిందితుడి అరెస్టు వివరాలు తన కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్. మాట్లాడుతూ.9వ తారీకు రోజున ఆత్మకూరు మండలం పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్ , ఆత్మకూరు పోలీస్ స్టేషన్ల సంయుక్త వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న మహబుబబాద్ జిల్లాకు చెందిన తండా నగేష్ అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగినది. ఇతని వద్ద మచిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకొని ఇతని సమాచారంపై మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని మొత్తం 20 కి క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేయడం జరిగినది. ఇట్టి నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను ఏ4: బాణోతు జయరాం అరుణోదయ కంపెనీ ఎం డి అయిన ఏ1 మాగులూరి సాంబశివరావుకు, ఏ5: తరిగొప్పుల శ్రీనివాస రావు మధ్యవర్తిగా ఉండి ఏ6 చెవుల నర్సింహులు తో నాకు పంపగా, ఒక్కొక్క ప్యాకెట్ రూ. 800/ కు కొనుగోలు చేసి వాటిని ఏ3: పంది రాముకు (2) బస్తాలు, ఒక్కొక్క ప్యాకెట్ రూ. 900/ చొప్పున కొనుగోలు చేసినాడు. ఆ తరువాత ఆ53: పంది రాము నుండి ఏ2: తండ నగేష్ కు ఒక బస్తా రూ. 1100/ కు కొనుగోలు చేసినాడు. ఏ2: తండ నగేష్ ఇట్టి ఒక్కొక్క ప్యాకెట్ ను రూ. 1300/ చొప్పున రైతులకు అమ్మి లబ్ది పొందినాడు. .

## తెలంగాణ అభివృద్దే జయశంకర్ సార్‌కు ఘనమైన నివాళి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*





ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ స్వాప్నికుడు, అచార్య జయశంకర్ అశయ సాధనతో సాధించిన తెలంగాణ అభివృదిఅయనకు ఘనమైన నివాళి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అచార్య కొత్తపల్లిజయశంకర్ వర్థంతి సందర్భంగా శనివార ఎమ్మెల్యే కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు తన జీవితాన్నిత్యాగం చేసిన మహానుభావుడు జయశంకర్ సార్ అని అయన ఒక విద్యావేత్తకే కాకుండా అయన చూపిన పోరాట పటిమ మనందరికిస్ఫూర్తిదాయమన్నారు. తెలంగాణ దార్శనికుడు, మార్గనిర్దేశకుడిగా నిధులు, నీళ్లు, నియామకాలు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణసాధనతోనే తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవచ్చుని నమ్మిన మహానుబావుడు జయశంకర్‌సార్ అన్నారు. అయన స్ఫూర్తితోమిర్యాలగూడ అభివృద్దిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు అంగోతు చక్రీనాయక్, అబ్దుల్లా, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్థంతి వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగం చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శి జయరాజ్‌ల అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళీయాదవ్,వినోద్, కిరణ్, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు. బిఅర్ఎస్ అధ్వర్యంలో..తెలంగాణ సిద్దాంతకర్త, మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్, కొత్తపల్లి జయశంకర్ సార్ వర్థంతి సందర్భంగాశనివారం స్థానిక బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ 4కోట్ల మంది తెలంగాణ ప్రజల అకాంక్ష కొరకు పోరాడిన గొప్పఉద్యమకారుడు జయశంకర్ సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి ఇలియాస్‌ఖాన్, ఎండి మాజీద్, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాస్‌రావు, గుడిసె దుర్గాప్రసాద్, ఎండి షోయబ్, జక్కా నాగేశ్వర్‌రావు, గంటా శ్రావణ్‌రెడ్డి, గంగుల బిక్షయాదవ్, వేణు, చందుయాదవ్, రామావతారం, తుమ్మల ఫణీకుమార్, పోల నాగార్జున,కొర్రపిడత లింగరాజు, నాగరాజు, చల్లా అంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రములో మరో కీలక ముందడుగు

*భువనగిరి, జూన్ 21 ప్రభాతవా*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి దర్శనార్థం వచ్చే ప్రతి భక్తునికి ప్రధానాలయంలో అభిషేక తీర్థ సంప్రోక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు మొదటగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు మాట్లాడుతూ స్వయంభువుల ఉదయం అభిషేకం చేసిన తీర్థ సంప్రోక్షణ ద్వారా ప్రతి భక్తునికి పవిత్రత చేకూరుతుందని అన్నారు. త్రికరణ శుద్ధి కలిగేందుకు తీర్థ సంప్రోక్షణ, తీర్థ వితరణ, ప్రసాద వితరణ కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. శరీర శుద్ధి కోసం తీర్థ సంప్రోక్షణ, ఆత్మ అంతః శుద్ధి కోసం తీర్థ స్వీకరణ, ప్రసాదం సేవించడంతో శరీర రుగ్మతలు దరి చేరవని అన్నారు. గర్భాలయంలో ఆవు నెయ్యితో దీపారాధన కార్యక్రమం చేపట్టడం వల్ల భక్తులు సంతోషం చేశారని అన్నారు. ప్రతి శనివారం లడ్డు ప్రసాదం మిగతా రోజులలో పులిహోర ప్రసాదం ఉచితంగా పంచడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా భక్తులు తెలిపారు. అభిషేక తీర్థ సంప్రోక్షణ కార్యక్రమంలో మొదటగా ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రసాదముల తయారీలో నూతన బాయిలర్స్ ఏర్పాటు : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం ప్రసాద తయారీ విభాగంలో రెండు బాయిలర్లను ఏర్పాటు చేశారు ఒక్కొక్క కెపాసిటీ 102 కిలోల ప్రసాదం తయారు చేసే సామర్థ్యం ఉంటుందని 40 నిమిషములలో ప్రసాదం సిద్ధమవుతుందని ఆలయ ఈవో వెంకట్రావు చెప్పారు. పులిహోర ప్రసాదం కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పంపిణీ అయ్యే విధంగా భక్తుల సదుపాయం కోసం బాయిలర్ల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద తయారీలో నాణ్యతను పరిశీలించిన ఆయన తగు సూచనలు ఇచ్చారు. శ్రీ స్వామి వారి దర్శనం కోసం కొండపైకి వచ్చే మెట్ల మార్గం భక్తులకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసేందుకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. కొండపైన అఖండ దీపారాధన ప్రదేశం వద్ద నూతనంగా భక్తులకు లడ్డూ పులిహోర ప్రసాదం అమ్మకం టికెట్ కౌంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. శివాలయంలో ఈవో వెంకట్రావు భక్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో సదుపాయాలు చేయనున్నట్లు చెప్పారు.

## ఆయిల్ పామ్ గురించి ప్రజలకి అవగాహన కల్పించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*సూర్యాపేట జూన్ 21 ప్రభాతవార్త:*



రైతులకి ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు వస్తాయని ప్రజలకి నమ్మకం కల్గించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు ఉద్యానవన అధికారులు, పతంజలి కి చెందిన అధికారులతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలకు నీరు ఎక్కువగా సరఫరా చేసి మంచిగా పెంచాలని, 15 రోజులలో ఇప్పటికే ఆసక్తి చూపిన రైతులకి చెందిన 800 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకి ఆదేశించారు.అలాగే రైతులకి డ్రిప్ట్ ఇరిగేషన్ కొరకు డి డి లు త్వరగా తీపించాలని, ఎవరైనా ఆర్థిక సమస్య ఉన్న రైతులుంటే వారికి సహకార బ్యాంకు ద్వారా లోన్లు ఇప్పించి డ్రిప్ట్ ఇరిగెషన్ కొరకు డి డి లు తీపించాలని తెలిపారు.రైతులకి ఇప్పటికే పంట చేతికి వచ్చిన ఆయిల్ పామ్ తోటలకి తీసుకెళ్లి ఆ రైతుల ద్వారా నూతన రైతులకి అవగాహన కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగుపై రైతుల సందేహాలు నివృత్తి చేయుటకి ఒక కాల్ సెంటర్, మొబైల్ యాప్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా రైతులకి సూచనలు ఇవ్వాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే 4740 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు అవుతుందని202526 సంవత్సరంలో జిల్లాలో నూతనంగా 3000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని జులై చివరి నాటికి రైతులని గుర్తించా లని ఆదేశించారు .ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రం రైతులందరికి అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రైతులకి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, ఉద్యానవన టెక్నీకల్ అధికారి మహేష్, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ నరేష్,పతంజలి కంపెనీ అధికారులు యాదగిరి, హరీష్ పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు అల్లుకు పోయాయి

## అధికారులు జర దేకోనా...!

చెన్నారావుపేట- ప్రభాతవార్త: విద్యుత్ తీగలే స్వాగత తోరణంలాగా మారి అధికారులకు స్వాగతం పలుకుతూ ప్రమాదకరంగా ఉన్న దృశ్యం చెన్నారావుపేట మండల కార్యాలయాల వద్ద కనిపిస్తుంది. ప్రధాన రహదారి చెంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీసీ రోడ్డుకు ఓ వైపు, తహసీల్దార్ కార్యాలయం మరోవైపు ఉన్నాయి. సమీపంలోనే విద్యుత్ సబ్‌స్టేషన్ ఉంది. సబ్‌స్టేషన్ నుండి మండల పరిషత్ కార్యాలయం మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా కొనసాగుతుంది. ఇట్టి లైన్‌కు పిచ్చి మొక్కలతో పాటు తీగలు సైతం అల్లుకుపోయాయి. అట్టి తీగలు స్థంబం నుండి విద్యుత్ తీగలను అల్లుకొని తహసీల్దార్ కార్యాలయం స్థంబానికి చేరుకున్నాయి. ఇట్టి దృశ్యం స్వాగత తోరణాన్ని మరిపిస్తుంది. చూసిన పలువురికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.



**-విద్యుత్ సరఫరాకు అంతరాయం** :కాగ విద్యుత్ తీగలను పిచ్చిమొక్కలు తీగలు అల్లుకుపోయి ఉండటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. తీగలు మొత్తం పూర్తిగా అల్లుకుపోవడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. రెవిన్యూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు వలు ఆన్‌లైన్ సేవలకు ఆలస్యం జరిగింది. తీగలు ఇలా ఉండటం మూలంగానే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కార్యాలయ సిబ్బంది వాపోతున్నారు. కాగా చెంతనే ఉన్నటువంటి విద్యుత్ అధికారులు రోజు వచ్చి వెళుతున్న ఇటువైపు మాత్రం చూడటం లేదంటున్నారు. ఇలానే ఉంటే విద్యుత్ ప్రమాదాలు సైతం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి అల్లుకుపోయిన చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.




## ముదిరాజ్ హక్కుల సాధన కోసం శ్రమించాలి

దుగ్గొండి, జూన్ 21, ప్రభాతవార్త



తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి ముదిరాజ్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వందన గార్డెన్‌లో శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జిల్లా ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ముదిరాజ్ మత్స్య సహకార సంఘం సభ్యులతో సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముదిరాజ్ మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల్లో ఉన్న ముదిరాజ్‌లను ఏకతాటిపై తీసుకొచ్చి అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా ముద్రబోయిన సుధాకర్ నియామక పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 27న జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా.బండ ప్రకాష్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకుల కొమ్మాలు, ఎన్‌ఆర్‌ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, నాయకులు సొప్పరి సోమయ్య, పద్మ, గుండ రాకేష్, విజయరామరాజు, రుద్రబోయిన వెంకన్న, వల్ల రమేష్, రావుల రాజు, తోట సాంబయ్య, సాంబయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఎంఇవో సారయ్య**

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎంఇవో కొర్ర సారయ్య అన్నారు. శనివారం పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తుండగా విద్యార్థి సంఘాల ఆరోపణల మేరకు ఆయన పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రైవేటు యాజమాన్యాలు పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇతర ఎలాంటి అమ్మకాలు చేపట్టినా కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్‌డిఎస్, ఏఐఎఫ్‌డి విద్యార్థి సంఘాల నాయకులు గడ్డం నాగరాజు, ఎంఎ అకీమ్‌నవీద్‌లు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మకూడదని జీవోలు ఉన్నాయన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతు ప్రైవేటు యాజమాన్యాలు అధిక రేట్లకు పుస్తకాలు విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ఇలాంటి స్కూళ్లకు వెంటనే అనుమతులు రద్దు చేయాలని ప్రైవేటు యాజమాన్యాలకు సపోర్ట్ చేస్తున్న వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



పట్టణంలోని అంగడి బజారులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ- మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ వెండర్స్ ఫుడ్ ఫెస్టివల్‌ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు రకాల తినుబండారాలను రుచి చూశారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలు

నల్లబెల్లి, జూన్ 21, ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలను శనివారం బిఆర్‌ఎస్ నల్లబెల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్‌సార్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో చేసిన సేవలు ఎనలేనివని, ఆయ కృషే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, నాగెల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొత్తగట్టు ప్రభాకర్, లెంకాలపల్లి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిళ్లపెల్లి రాజు, మాజీ వార్డు మెంబర్ పెద్దబోయిన రాజన్న, మటూరి హరీష్, ఉప్పునూతల ప్రభాకర్, సద్దాం హైమద్, తంగెళ్ల వేణు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో**....తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు కామిశెట్టి ప్రశాంత్, పూన రమేష్, యాదగిరి సుధాకర్, గుండెకారి రంగారావు, తొగరు వెంకటేశ్వర్లు, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, రవికుమార్, ఎండి. అక్బర్‌పాషా, చంద్రగిరి రమేష్, శంకేషి మణి, యాదగిరి మధు, రమేష్, దిలిప్, ముదురగోల కృష్ణ, రాజేశ్వర్‌రావు, తొగరు ప్రవీణ్, కక్కెర్ల సుమన్, వారణాసి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రాబెల్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గణపురం జూన్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఫ్రాబెల్ మోడల్ పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ధ్యానం, యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనసు ఉల్లాసంగా ఉంటుందని ఆసనాలు వేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతిరోజు విద్యార్థులు తల్లిదండ్రులు తప్పక యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్‌ఫోన్‌తో సమయాన్ని వృధా చేసుకోవద్దు

**-ఎస్ఐ రణధీర్**

దుగ్గొండి, జూన్ 21, ప్రభాతవార్త



విద్యార్థులు సెల్‌ఫోన్‌తో సమయాన్ని వృదా చేయవద్దని స్థానిక ఎస్ఐ రావుల రణధీర్ అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దుగ్గొండి పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌తో మోసపోవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు ముందు వివిధ రకాల ఫోన్‌లకు మెసెజ్ పంపుతారని లింక్‌ను ఓపెన్ చేయవద్దన్నారు. సెల్‌ఫోన్ లింక్‌ను ఓపెన్ చేస్తూ మీ అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బులన్నీ తస్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి సెల్‌ఫోన్ వాడవద్దన్నారు. మీకు బహుమతులు వచ్చాయి తీసుకొండని మోసం చేయడం జరుగుతుందన్నారు. పదో తరగతి వరకు సెల్‌ఫోన్‌ను వాడకుండా పుస్తకాలు బాగా చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్లగానే జులాయిగా తిరగకుండా పుస్తకాలు పట్టుకొని పఠనం చేయాలన్నారు. అసాంఘీక శక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు యూట్యూబుల్లో రీల్స్ చేస్తూ వారి యొక్క జమాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఈ సమావేశంలో ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి, ఎస్‌కె అహ్మద్, సంధ్యారాణి, రజిని, జిమ్మిలాల్, కిరణ్‌కుమార్, కరుణ, శ్రీనివాస్, మహేష్, పీడీ ఐలయ్య, మధు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# యోగాతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చు

**-బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి**

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త

యోగాతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కాటారం మండలకేంద్రంలో బిజెపి నాయకులు యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి మాట్లాడుతూ..ప్రజలందరూ నిత్యం చేయాలని, యోగా చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం వల్ల సరైన జీవితాన్ని జీవించవచ్చన్నారు. ప్రతిరోజు ప్రాణాయామం యోగాసనాలు ధ్యానం మూడు చేయాలన్నారు.



యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతులు అవుతారని, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానం కన్నా మించిన సంపద లేదన్నారు. ఎంతో మంది రుషులు యోగాను కనిపెట్టి మనకు అందించారన్నారు. కాలక్రమేణా ప్రజలు మర్చిపోతున్నా తరుణంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు తెలియజేసి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించారన్నారు. ప్రజలందరూ ప్రతినిత్యం యోగా చేసి భావితరాల పిల్లలకు యోగాను అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, బండం లల్లారెడ్డి, జిల్లాల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్, సదానందం, డోలి అర్జయ్య, చీర్ల అశోక్ రెడ్డి, చీర్ల బాపురెడ్డి, గండు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



ఇటీవల కాటారం నూతన డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డితో పాటు యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు చీటూరి మహేష్, జాగిరి రాజబాబు, కోడి రవికుమార్, చీర్ల తిరుపతి, మేడిపల్లి కిరణ్, చినాల బ్రహ్మారెడ్డి, కామిడి వెంకటరెడ్డి, చీర్ల సమ్మిరెడ్డి, బండారి శ్రీధర్, మారగోని శ్రవణ్, జూకంటి రమేష్, దేవేందర్, సురేందర్ రెడ్డి, బీసుల నర్సయ్య తదితరులు ఉన్నారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం చేకూరుతుంది

**-కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కస్తూరిభాలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు**

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



యోగాతో మానసిక ఆరోగ్యం, శరీరక ధృఢత్వం పెంపొందుతాయని కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత పేర్కొన్నారు. జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం కస్తూరిభాలో విద్యార్థులు, ఉపాధ్యాయినీల చేత యోగాసనాలు, సూర్య నమస్కరములు చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..యోగా వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయినీలు విజయ, సరిత, అరుణ, రాజేశ్వరి, సుజాత, శిరీష, మణిమాల, రాజమణి, స్వప్న, కవిత, శ్రీలత, నళిని, రాజమణి, శ్రావ్య, లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన బిజెపి నాయకులు

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను బిజెపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ సూర్య నారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, జిల్లాల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్, సదానందం, డోలి అర్జయ్య, చీర్ల అశోక్ రెడ్డి, గండు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందు యోగా

**-ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర గోపి నాయక్**

**-మద్దులపల్లి ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు**

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందు ఒక్క యోగాతోనే సాధ్యపడుతుందని మద్దులపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర గోపి నాయక్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలంలోని మద్దులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులతో యోగాసానాలు వేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ..మానసిక వికాస సిద్ధికి, శరీరం మనసుకు మధ్య సమతుల్య సాధనకు యోగా ఉపయోగపడుతుందని, కావున ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.రాజశేఖర్, కారోబర్ డోలి చౌదరి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అయిన కూడా తహసిల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల జాప్యం

**ఎస్సీ రిజర్వేషన్ ల వారీగా వెంటనే సర్టిఫికెట్స్ జారి చేయాలి**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**

మహదేవపూర్, జూన్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ అయినప్పటికీ కూడా రిజర్వేషన్ ఫలాల వారిగా సర్టిఫికెట్లు జారీ కావడంలేదని, ఇప్పటివరకు సర్కులేషన్ జీవో ఇంప్లిమెంట్ చేయకపోవడం ఎస్సీ కులాల వారికి చదువులో ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని, రిజర్వేషన్ల వారీగా గ్రూపులుగా ఏర్పాటు చేసి విద్యార్థులు నష్టపోకుండా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ అధికారికంగా ఇప్పటివరకు తహసిల్దార్ కార్యాలయంలో గ్రూప్ వారీగా ఎస్సీలకు సర్టిఫికెట్లు ఎందుకు ఇవ్వడం లేదు అధికారులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులు నష్టపోయే విధంగా ఉన్నారని తక్షణమే జీవోను ఇంప్లిమెంట్ చేయాలని గ్రూప్ ల వారీగా ఎస్సీ వర్గీకరణ చట్టంను అధికారులు పాటించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

## బెగులూరు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొయ్యల సారయ్య ఎన్నిక

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

మహదేవపూర్, జూన్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు కొయ్యాల సారయ్య, ఉపాధ్యక్షులు కోయ్యాల శ్రీను, కార్యదర్శి మంద ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొయ్యాల రాము, కోశాధికారి మహేష్, ప్రచార కార్యదర్శిగా కోయ్యల సదానందం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై ఏడవ తేదీన అన్ని గ్రామాల్లో దండోరా జెండా ఆవిష్కరణ చేసి అన్న ఏ పిలుపు ఇచ్చిన సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యాల భాస్కర్, కొలుగురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా భూమి పూజ

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కోసం నూతనంగా గద్దెను నిర్మించడానికి భూపాలపల్లి ఇంచార్జ్ రుద్రారపు రామచంద్రం భూమి పూజ చేసి ప్రారంభించినట్లు ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ తెలిపారు. మండలకేంద్రంలో జూలై 7వ తేదీన ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని, సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ ఆశయాలను నెరవేర్చడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాటారంలో ప్రతి ఊరుణ ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి అధ్యక్షతన భూమి పూజ చేయగా చిరంజీవి బెకాయ కొట్టి గద్దెనిర్మానం కోసం తన వంతుగా అతి త్వరలోనే నిర్మాణం చేసి మందకృష్ణ మాదిగ ఆశయాలు కొనసాగిస్తామని, జూలై 7వ తేదీన అన్ని వర్గాల ప్రజలతో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చీపెల్లి చిన్ని, సంతోష్, దేవేందర్, మహాదేవపూర్ మండలాధ్యక్షులు బెల్లంకొండ సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భరోసా సఖి

*హన్మకొండ టౌన్, ప్రభాత వార్త*

మహిళలకు భరోసా సఖి కేంద్రం అని సఖి లీగల్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీదేవి అన్నారు.శనివారం సఖి అవగాహనా కార్యక్రమం హన్మకొండ లోని సుభాష్నగర్ కాలనీ, కొత్తూరు జెండా, హనుమకొండ. అంగన్వాడి సెంటర్లో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మేడం పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి



రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది. ఈ సదస్సులో సఖి కేస్ వర్కర్ భారతి , పుష్ప , మోనిక , కళావతి , వాణి ,ఎస్ హెచ్ జి మెంబర్స్ పాల్గొన్నారు.




## యోగ మన జీవితంలో అంతర్భాగం కావాలి

*౨ ప్రభాత వార్తా సుబేదారి:*



చిన్న రోగాలకు సైతం ప్రాచ్యత్త వైద్యం వైపు వెళ్లే ఈ రోజుల్లో యోగ అన్నింటికీ సంజీవినిలా మారిందని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ద్దీ. రీ. పట్టాభి రామ రావు చెప్పారు. యోగ అభ్యసనం మనిషికి ఆరోగ్యం, శక్తి, తేజస్సు అందిస్తాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ మరియు బార్ అసోసియేషన్ హనుమకొండ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగ దినోత్సవంలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ బార్ అస్సిసియేషన్ వారు యోగ ట్ షర్ట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగ గురు జితేందర్ గారు మరియు యోగ గురు విజేందర్ పటేల్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, సెక్రటరీడిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హనుమకొండ మరియు సెక్రటరీడిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వరంగల్, ఇతర న్యాయ మూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పింగిలి కళాశాలలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 21 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీజీ కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 , ఫిజికల్ ఎడ్యుకేషన్ ,హెల్త్ క్లబ్ మరియు జువాలజీ డిపార్ట్మెంట్ ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి మాట్లాడుతూ, యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతీయుల జీవన విధానం అని, నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా శిక్షకులు అన్నమనేని సునీత మాట్లాడుతూ, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని ,!!ఒత్తిడి తగ్గి, నిద్ర మెరుగవుతుందని హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుందని, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతాయని, రోగనిరోధక శక్తిని,జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని మరియు గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని యోగ ప్రాముఖ్యతను, ప్రయోజనాలను వివరించారు. తదనంతరం సూర్య నమస్కారాలు, ఆసనాలు వేయించి, ప్రాణాయామం చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.జి సుహాసిని, డా.సురేష్ బాబు, డా.ఎం అరుణ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, కవిత, రామా రత్నమాల, డా.వి.మమత, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జి.జ్యోతి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ పి.సుభాషిణి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

## యోగా భారతీయ వారసత్వ సంపద

*జూన్ 21, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యోగాను ఐక్యరాజ్యసమితి 177 దేశాల అనుమతితో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగాను అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీ ని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రాల సమాచారం అందించినట్లయితే యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో



ఉపయోగపడుతుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.

## కే డి సీ లో రామచంద్ర మిషన్ వారిచే యోగా కార్యక్రమం

*ప్రభాతవార్త హనుమకొండ* విద్యావిభాగంజూన్21:

స్థానిక కాకతీ య ప్రభుత్వ కళాశాల (అటానమస్) హనుమకొండ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం యూనిట్లు, వ్యాయామ విద్యా విభాగం మరియు ఎన్సిసి వారి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో యోగా కార్యక్రమం నిర్వహించ బడ్డిది. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వరంగల్ కోఆర్డినేటర్ శారద యోగా ప్రాధాన్యతనువివరించారు సూక్ష్మయోగ, యోగాసనాలను చేయించారు.నిత్యజీవితంలో యోగా ప్రాధాన్యతను వివరిస్తూ శరీరము మనసు ఆరోగ్యంగా ఉండడానికి యోగా దోహద పడుతుందని తెలిపారు .కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ అరుణ కూడా యోగ ప్రాధాన్యత వివరించినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం యూనిట్లు ,వ్యాయామ విద్యా విభాగం ఎన్సిసి వారిని అభినందించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రజనీలత ,జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ గన్ సింగ్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సీతారాం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శశికాంత్ ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ ప్రసూన, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ రవి కుమార్ మరియు కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

## ఏ వి వి కళాశాలలో మానవాళి ఆరోగ్యానికి యోగా కార్యక్రమం

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 21:*

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర సమాచార శాఖ మరియు ఎన్వైకే ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో "యోగా డే"ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగా గురువు పురుషోత్తం విచ్చేసి విద్యార్థులకు యోగ యొక్క ఉపయోగాలు,విశిష్టత గురించి తెలుపుతూ ముఖ్యంగా వాలంటీర్లకు జ్ఞాపకశక్తి, స్ట్రెస్ రిలీఫ్ పై వివిధ రకాలైన ఆసనాలు వేయించారు, అలాగే కళాశాల లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ యోగా కార్యక్రమ తర్వాత విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసినట్లుగా ఈ యోగాను ఈ రోజే కాకుండా కనీసం వారానికి రెండు మూడు రోజులు విద్యార్థులకు శిక్షణ జరిగేలా చేసి మానసిక శారీరిక దృఢత్వం ఉండేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి భారతీయ సంస్కృతి అందించిన గొప్ప వరమని, యోగని ప్రతి ఒక్కరూ సాధన తోని ఒక్క పైసా ఖర్చు లేకుండా వివిధ రకాలైన జబ్బులను అరికట్ట వచ్చని తెలియజేశారు. అలాగే కేంద్ర ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారి శ్రీధర్ మాట్లాడుతూ ఈ యోగ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రోజుకు కనీసం 30 నిమిషాలైనా సాధన చేయాలని తద్వారా ఆరోగ్యవంతులుగా జీవిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్వైకె డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు , కళాశాల సిబ్బంది డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్, సంజీవ, చండీశ్వర్, జి శ్రీనివాస్, సీనియర్ వాలంటీర్లు నవ్య శ్రీ, దేవిశ్రీప్రసాద్ ,సాకేత్ ,సాత్విక్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ సామగ్రి ధరలు అంతట ఒకే విధానంలో ఉండాలి

*జూన్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా కార్మిక శాఖ నిబంధనలు మేరకు ఇంటి నిర్మాణానికి తాపీ మేస్త్రికి చెల్లింపు, నిర్మాణ సామగ్రి, పరికరాలు అంతా కూడా ఒకే ధర ప్రకారం ఉండాలని హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్ శనివారం తెలిపారు. నిబంధనల మేరకు జిల్లాలోని మండల స్థాయిలో తాపీ మేస్త్రీలు, స్టోన్ క్రషర్, ఇటుక బట్టీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి తాపీ మేస్త్రీలు ఒక చదరపు అడుగుకు రూ. 290 మించకుండా చేయాలని, స్టోన్ క్రషర్ యజమానులు కంకర ను టన్నుకు రూ. 600 మించకుండా సరఫరా చేయాలని, అదేవిధంగా ఇటుక బట్టి యజమానులు మట్టి ఇటుకను రూ. 8, సిమెంటు 9!!12 సిమెంట్ ఇటుకకు రూ. 25కు మించకూడదని నిబంధనల మేరకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవోలకు ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తారని గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్ తెలిపారు.

## స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచీ

*జూన్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కెసిఆర్ కి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అండగా దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ సర్ పేరు స్మృతి వనంగా మార్చడం జరిగింది అని అన్నారు .ఆ మహనీయుని ఆశయాల సాధనలో కొనసాగుతాం, నీళ్ళు నిధులు నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారధి అని అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. లోని జయశంకర్ సర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

సి.హెచ్ .మహేందర్ జి, జిల్లా అదనపు కలెక్టర్, రెవిన్యూ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది.జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు కృషి చేయాలని, ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు కటుదిటమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లాలో ఎక్కడైనా గంజాయిని అంతర



పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని, ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 , కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం పోస్టర్ను ఆవిష్కరించారు.

## కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన జంపన్న

కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :** హుజురాబాద్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నందు అక్రమంగా అరెస్టు చేసి హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా టిఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ములాకత్ ద్వారా సుబేదారి పోలీస్ స్టేషన్ వెళ్లి పాడి కౌశిక్ రెడ్డిని కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు.ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. కాబట్టే ఆయనపై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. గత ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టే కుట్ర అనేక నెలల నుంచి కొనసాగుతూనే ఉంది. ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు, బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ఎప్పటికీ దెబ్బతీయలేవు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకునే



రేవంత్ ఎమర్జెన్సీని తలపించేలా ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబాస పాలవుతున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడు.అసమర్ధ ముఖ్యమంత్రి ఆదేశాలతో అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలన పై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందనీ బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో యోగా దినోత్సవం

యోగ శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది

ములుగు డిఎస్పి ఎన్. రవీందర్

**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లాలోని సన్ రైజర్స్ హైస్కూల్ నందు నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి రవీందర్ , సీఐ సురేష్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత పాఠశాల కరస్పాండెంట్ ప్నెట్ట రాజు వహించారు .ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచుకోవడానికి యోగా అమూల్యమైన సాధనమని అన్నారు. మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోంది. మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని




తెలిపారు.యోగ శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు. యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అభయమిత్ర ప్రజల భద్రతకు భరోసా ఇచ్చే కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమం గురించి వివరించి యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు అని పలు సూచనలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బల్గూరి జనార్ధన్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి



ములుగు జిల్లా క్రైమ్

బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిజెపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం శక్తి కేంద్ర సమావే శాన్ని బీజేపీ మండల ఉపాధ్యక్షురాలు అంకాల దుర్గ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర పథకాలు చేరే విధంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలను తమ పథకాలుగా ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తుండటాన్ని ఆమె తీవ్రంగా విరోధించారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు రామెళ్ల రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొల్లె సునీల్, మండల ఉపాధ్యక్షుడు తోటా సతీష్, సీనియర్ నాయకులు జల్లి గంపల లక్షీ మ్రపతి, చిట్టెం ఈశ్వర రావు, బూత్ అధ్యక్షులు కంపెల రవీందర్, గణేష్, సురేష్, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న హీరో సాయి శ్రీనివాస్

**మంగపేట జూన్ 21, ప్రభాత వార్త.** మల్లూరు శ్రీ హేమాచల లక్షీ మ్ర నృసింహస్వామి వారిని సిని నిర్మాత బెల్లంకొండ సురేష్ కుటుంబ సమేతంగా. సాయి శ్రీనివాస్ సాయి గణేష్ దర్శించుకున్నారు ముందుగా అలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత గర్భంలో స్వామి వారి అభిషేకం లో పాల్గొన్నారు. తరువాత అర్చకులు స్వామివారి విశిష్టత వివారించి ఆశీర్వాచనం చేసి శేషావస్త్రాలు తీర్థప్రసాదాలు అందచేసారు.



# ములుగు వార్త

## చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం

జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్.జి

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,** జిల్లా యువజన క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ నుండి ఒలంపిక్ రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ తో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ లో ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని, ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. జిల్లా యువజన క్రీడల అధికారి సర్దార్ సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, యూత్ స్పోర్ట్స్ క్రీడల శిక్షకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## మల్లంపల్లిలో ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు

ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ప్రొ.జయశంకర్

టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని మల్లంపల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ అన్నారు. టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశం మేరకు ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని మల్లంపల్లి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలెపు శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో 1934, ఆగస్టు 6వ తేదీన జన్మించిన జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా కెసిఆర్ కు ముఖ్య సలహాదారుగా తోడ్పాటు అందించారని తెలిపారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలని, మా తెలంగాణ మాకు కావాలని పోరాటం చేసి, తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటును చూడకుండానే ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధితో 2011 జూన్ 21 వ తారీఖున జయశంకర్ మరణించారని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు ద్రోణాచారి, హరినాథం, మల్లారెడ్డి, మొర్రి రాజు, చోటు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో భూ భారతి చట్టాన్ని ఆదివాసీలకే వర్తింప జేయాలి

**అవినీతికి పాలపడుతున్న రెవిన్యూ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి**

**ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మోడెం నాగరాజు**

**షెడ్యూల్ ఏరియాలో కేరళ ఫోరెన్ సిక్ ఆడిట్ సంస్థ ద్వారా ఆడిట్ చేపించాలి**

**ఏజెన్సీ లో భూ భారతి దరఖాస్తు గడువు తేదీ పొడిగించాలి..**



**వాజేడు ప్రభాత వార్త 2018** భూ ప్రక్షాళన సమయం లో షెడ్యూల్ ప్రాంతమైన వాజేడు మండలం లోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి వలస గిరిజనేతరుల హస్తగతం అయిందని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు. ప్రభుత్వ భూములన్నీ వలస గిరిజనేతరులు ధరణి లోని కొన్ని లొసుగులను అడ్డు పెట్టుకొని వేలాది ఎకరాల భూములను కాజేసారని అన్నారు. కేరళ ఫోరెన్సిక్ ఆడిట్ సంస్థ ద్వారా పట్టాల కోసం గిరిజనేతరులు సమర్పించిన నకిలీ సెటిల్మెంట్ పట్టాలు, వివిధ డాక్యుమెంట్స్ లను మరోసారి పరిశీలించి ఫోరెన్సిక్ ఆడిట్ చేపించాలని ఆయన అన్నారు. శనివారం ఆయన ఇప్పగూడెం గ్రామం లోని ప్రజల చేత ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూ భారతి చట్టం పైన ఆదివాసీలకు ప్రత్యేక అవగాహనా కల్పించారు. భూ భారతి చట్టం పైన ఆదివాసీలకు సమగ్ర అవగాహన అధికారులు కల్పించకపోవడం కారణంగానే ఇంకా అనేకమంది దరఖాస్తు చేసుకోలేక పోయారని అన్నారు. దరఖాస్తూ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఏరియాలో భూ భారతి చట్టాన్ని ఆదివాసీలకే మాత్రమే వర్తింప జేయాలనీ వలస గిరిజనేతరులకు కాదని తెలిపారు. 1970 తర్వాత షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు పట్టాలు చేయరాదని ఎల్ టి ఆర్ చట్టం చెప్తున్నా నేటికీ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గిరిజనేతరులకు ఎందుకు పట్టాలు చేస్తున్నారని ప్రశ్నించారు. అడిగేవారు లేరని తమకు ఇష్టం వచ్చినట్టు రెవిన్యూ అధికారులు వలస గిరిజనేతరులకు పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ఒక వలస గిరిజనేతరుడు రాజకీయ నాయకుడి అవతారం ఎత్తి నిత్యం తహసీల్దార్ కార్యాలయం లోనే తిష్ట వేసి అక్కడే ఉంటున్నాడని ఆయన మండిపడ్డారు. అక్కడ ఆ వలస గిరిజనేతరుడికి పని ఏమినేటని నిలదీశారు . వాజేడు మండలం లో సమగ్ర రీ సర్వే చేపిస్తే అధికారుల అవినీతి బాగోతం బట్టబయలు అవుతుందని అన్నారు. ప్రభుత్వ భూములను దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పర్షిక. రాజేందర్,కోర్స.చందు, మోడెం. శ్రావణ్, కుంజా. అనిల్, పూనెం. విజయ భాస్కర్, కుంజా. సునీల్. కోర్స. మోహన్ తేజ పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పసర ఎస్ ఐ అచ్చు. కమలాకర్.**

**ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర, చల్వాయి, గోవిందరావుపేట, పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జడ్పిహెచ్ఎస్ స్కూల్స్ లో పిల్లలతోపసర ఎస్ ఐ కమలాకర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి, యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు యోగ శుభాకాంక్షలు తెలిపి తెలిపారు. జూన్ 21 వేసవికాలం ఉత్తర అర్ధగోళంలో సంవత్సరంలో అతి పొడవైన రోజు సమతుల్యత, పునరార్ధరణకు ప్రతీకగా గా ఉంటుందని, ఇది యోగ యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రపంచ వేడుకకు సరైన రోజుగా మారిందని, యోగ మానసిక బలం ను శారీరిక బలాన్ని చేస్తుందని అన్నారు. అదేవిధంగా మనిషి ఏకగ్రత స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుందని, ప్రతిరోజు యోగా చేయటం వలన రోగ నిరోధక శక్తి శక్తిని పెంచి శ్వాస వ్యాయామాలు ఒత్తిడి తగ్గిస్తాయని అన్నారు. యోగా అంటే,వ్యాయామం మాత్రమే కాదు,ఇది ఐక్యత, సామరస్యాన్ని చాటి చెప్పే నిత్యసాధన. అంతేకాకుండా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పనిచేయాలని,యువతీ, యువకులు గంజాయి డ్రగ్స్ లాంటి చెడు వ్యాసనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగ అలవాటు చేసుకోవాలని కోరారు.యోగాతో ఆయుష్షు పెరగడం తో పాటుఆరోగ్యం గా ఉంటారని, యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం . ఖియోగఖి అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందిని, శరీరం మనస్సు కలయికకు ప్రతీకగా చేరడం లేదా ఏకం చేయడం అని,నేడు ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆచరించబడుతోంది అన్నారు. యోగా అనేది మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది. మన ఆరోగ్యానికి, మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం. యోగా అంటే వ్యాయామం మాత్రమే కాదు, మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడానికి ఇది ఒక మార్గం, యోగా అనేది శారీరక శ్రమ కంటే ఎక్కువ మరియు రోజువారి జీవితంలో సమతుల్య వైఖరిని కొనసాగిస్తుందని, పనితీరులో నైపుణ్యాన్ని ఇస్తుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఎస్ఐ కమలాకర్ కు పోలీస్ సిబ్బందికి యోగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అక్రమాలను అరికట్టాలి...**

**ప్రజా పాలన అని చెబుతునే కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్యాయం**

**చల్పాక ఆదివాసులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.,**

**మాజి జెడ్పివైస్ చైర్ పర్సన్ బడెనాగజ్యోతి**

***తాడ్వాయి జూన్ 21 ప్రభాతవార్త***

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి !! మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపుర్ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి గారు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆమె ప్రభుత్వం పై మండిపడ్డారు. ములుగు జిల్లాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాటాపుర్ గ్రామంలో 108 మందికి భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశామని , కొన్ని రోజుల తర్వాత ఎన్నికలు రావడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇండ్ల పట్టాల లబ్ధిదారులను అధికారులు జాప్యం చేయడంతో అక్కడి ఎమ్మార్వోను కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందించిన కూడా ఇండ్లపట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా ఇండ్ల పట్టాల లబ్ధిదారులపై స్పందించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. మేడారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందా చేస్తూ ఉండగా అక్కడి ఎమ్మార్వో గిరిబాబు, మంజూల వారి లారీలను పట్టుకోని ఎమ్మార్వో ఆఫీస్ కు తరలించిన నేపథ్యంలో వారి మీద ఉన్న కోపంతో అధికారులను బదిలీ చేయించి అక్రమ సంపాదనకు ఒడికడుతున్నారని ఆమె అన్నారు. నిత్యం మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివస్తావుంటే ఇంచార్జి ఎమ్మార్వోలు నియమించడం ఏమిటని బడే నాగజ్యోతి గారు ప్రశ్నించారు. అదేవిధంగా అడవినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసుల గుడిసెలను ఫారెస్ట్ అధికారులు తొలగించడం బాధాకరమైన విషయం అని అన్నారు. చల్పాక గ్రామంలో ఆదివాసులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు దిడ్డి మోహన్ రావు, నుశెట్టి రమేష్, పోగు నగేష్, ఇంద్రారపు లాలయ్య, సాయిని లక్షీ మ్మనర్సు, బందెల తిరుపతి, దొనకే తిరుపతి, గ్రామ అధ్యక్షుడు రంగు సత్యం, ఎండి రఫిక్, గందు బిక్షపతి, జాదు చంద్రం, మాజీ సర్పంచి గౌరమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు



# ఏటూరునాగారం వార్త

## జూన్ 20 నుండి 26 వరకు ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాలు.

**ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ.**

**ఏటూరునాగారం రూరల్,జూన్ 21,ప్రభాత వార్త :** జూన్ 20 నుండి 26 వరకు ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాలు జరుగుతున్నందున ములుగు జిల్లా పోలీస్ 20వ తారీకు నుండి 26వ తారీకు వరకు ప్రతిరోజు ఒక్కొక్క కార్యక్రమం చేపడుతున్నది.ఇందులో భాగంగా ఈ రోజున తేది 21.06.2025 న కొమరం భీమ్ క్రీడా ప్రాంగణంలో ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఆశ్రమ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ఆశ్రమ పాఠశాల విద్యార్థి విద్యార్థినులతో 11 వ అంతర్జాతీయ యోగ దినత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు ఇట్టి కార్యక్రమంలో ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ తప్పనిసరి రోజు వారి దినచర్యలో భాగంగా యోగాను తప్పనిసరిగా చేయాలి. యోగ అనేది శారీరక దుడత్వం కాకుండా మానసికంగా కూడా మానషికంగాకూడా బలాన్నిస్తుంది. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండ తమ చదువులపై ఏకాగ్రత చూపిస్తూ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు.మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాల సంధర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.21 తేది : ప్రపంచ యోగ దినోత్సవం గా డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ స్కూల్ విద్యార్థి విద్యార్థులచే కార్యక్రమం చేయడం జరిగింది22 న: మాదకద్రవ్యలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం.23 న: అన్ని మండల ప్రధాన కార్యాలయలలో మండల్ విద్య అధికారి మరియు స్కూల్ ప్రధాన అద్యాపకులులతో ప్లాంటేషన్ డ్రైవ్.24 న: అన్ని గ్రామాలలో డిజిటల్ ఎంగేజ్మెంట్ ప్లాన్ సోషల్ మీడియా ద్వారా వీడియో క్లిప్స్ ప్రచారం చేపడుతుంది.25 న: అన్ని స్కూళ్లలో వ్యాస రచన మరియు మాదకద్రవ్యల వ్యతిరేక పోస్టర్ తయారీ పోటీలు చేయబడును.26 న: జల్లా కేంద్రంలో మాదకద్రవ్యలకుకి వ్యతిరేకంగా పెద్ద ర్యాలీతో యువత లో అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ తెలిపారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సునీల్ కుమార్**

**ప్రభాతవార్త ఏటూరునాగారం** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ,కొత్తపల్లి.జయశంకర్ వర్ధంతి వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని ప్రొ,జయశంకర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలు పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొ;జయశంకర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుండి మరణించే నాటి వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తాను (ఎక్కని బండ లేదు మెక్కని జెండ) లేదు జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించిన మహానేత మన తెలంగాణ జాతిపిత ప్రొ,జయశంకర్ అని అన్నారు. అలాంటి మహ నీయులు అరుదుగా జన్మిస్తారని జయశంకర్ ను సృష్టి ఉన్నంత వరకు తెలంగాణ ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు తెలంగాణ పోరాటంలో శోధించు బోధించు సమీకరించు అనే డా,బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నినాదాన్ని తెలంగాణ పోరాటంలో పాటించి తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసి మొత్తం తెలంగాణ సమాజాన్ని,సబ్బండ వర్గాల ప్రజానీకాన్ని ఏకం చేసి రీదిళి సాక్షి గా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యూహాలు పన్నిన మహా నేత అని సునీల్ కుమార్ అన్నారు. ఈ కార్య క్రమంలో తీళిళీ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ.మల్లారెడ్డి, శితిదిళీ చైర్మన్ కూనూరు.అశోక్ గౌడ్,నూతి.కృష్ణమూర్తి, సప్పిడి. రామ నరసయ్య, తాడూరి. రఘు, కావిరి చిన్నికృష్ణ, ఈసం.స్వరూప, కుమ్మరి. చంద్రబాబు, ఎస్కే.ఖలీల్,జాడి.భోజరావు,కాళ్ళ.రామకృష్ణ,దడిగల.లక్ష్మణ్,పరికి. దీపాక.శ్రీరాములు, బాస.శరత్, కట్కూరి.రాఖి మరియు తదితరులు పాల్గొన్నారు



# యోగాతో ఆరోగ్య కరమైన జీవన శైలి

**నర్సంపేట, జూన్ 21, (ప్రభాతవార్త)**
ప్రతి వ్యక్తి రోజులో కొంత సమయాన్ని యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం కొనసాగించవచ్చని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులతో యోగసనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బి.రాజేష్, వి.అరుణకుమారి, యస్, వాణి, కే.శౌరి, అసంతిన, యస్.రవీందర్‌రెడ్డి, ఎ.రవి, భాస్కర్, బి.రాజమౌళి, రమేష్, ఎ.సుజాత, బి.నిర్మల, యస్.స్వరూప, పద్మ, శ్రీలత, ఎ.దివ్య, షేహనాజ్‌లు పాల్గొన్నారు.

**-బిజెపి పార్టీ ఆధ్వర్యంలో......:** బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ పాల్గొన్నారు. అక్షర స్కూల్



బాలాజీ స్కూల్స్‌లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.

**నల్లబెల్లిలో....:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం ఆసనాలు వేసి యోగా వల్ల కలిగే ఆరోగ్యకరమైన జీవితాన్ని విద్యార్థులకు సూచించారు. మేడపల్లి, నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాల సిబ్బంది యోగా దినోత్సవాన్ని నిర్వహించడంతో పాటు ఆసనాలు, యోగా గురువుల ప్రవచనాలను గుర్తు చేసుకున్నారు. స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు, బిజెపి, యువజన సంఘాలు, యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుకున్నారు.

**దుగ్గొండిలో....:** యోగాతో ఏకాగ్రత పెంపొందుతుందని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగ ఆసనాలు పద్మఆసనం, శిరస్సు ఆసనం వేశారు. ధ్యానం చేయడం చాలా మంచిదన్నారు. ప్రాథమిక పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు యోగసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి, ఎస్‌కే.అహ్మద్, సంధ్యారాణి, రజిని, జుమ్మిలాల్, చరణ్‌కుమార్, కరుణ, శ్రీనివాస్, మహేష్, దేవేందర్, ఐలయ్య విద్యార్థులు పాల్గొన్నారు. మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో యోగాసనాలు నిర్వహించారు. విద్యార్థులతో ఆసనాలు నిర్వహించారు.

# ప్రపంచశాంతి ఆరోగ్య జీవనశైలి యోగాతోనే సాధ్యం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 (ప్రభాతవార్త) :**
ప్రపంచ శాంతి, సామరస్యాలకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగాసనాలు ప్రతిబింబమని ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ సీఈవో ఆచార్య గడ్డం భాస్కర్ తెలిపారు. పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బాస్కెట్‌బాల్ మైదానంలో ఉజ్వల భారతి ఆధ్వర్యంలో ఉదయం 6గంటల నుండి 7:30 గంటల వరకు యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం భాస్కర్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. యోగాసనాలు మన జీవితంలో భాగమైతే నిశ్చలమైన మనస్తత్వం కలిగి, శరీరానికి, మనస్సుకు మధ్య సమతుల్యత ఏర్పడి పటిష్టమైన జీవనయానం కొనసాగుతుందని వివరించారు. పురాతన కాలం నుంచే యోగాసనాల గొప్పతనం తెలుసు కాబట్టి మన దేశంలోనే కాకుండా విదేశీయులు సైతం వీటిని ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. మహర్షి



పతంజలి తన యోగ సూత్రాల ద్వారా ఈ రంగానికి విశేష కృషి చేశారని తెలిపారు. నియమం తప్పకుండా యోగాసనాలు చేయడం వల్ల అనేక సమస్యలు పరిష్కరించబడతాయని, దేహం చురుకుగా ఉంటుందని, ఆందోళనలు తగ్గి ప్రశాంతత ఏర్పడుతుందని భాస్కర్ వెల్లడించారు. ఆరోగ్య సమస్యలకు యోగా ద్వారా పరిష్కార మార్గాలు లభిస్తాయని ఆయన అన్నారు. యోగాసనాలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా మానవతా విలువలతో కూడిన సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతి సామరస్యాలకు కేంద్ర బిందువుగా మారుతుందని చెప్పారు. సూర్య నమస్కారాలు యోగాలో ముఖ్యమైన ఆసనమని, ప్రస్తుత ప్రపంచ పోటీ మార్కెట్‌లో డిజిటల్ టెక్నాలజీ, ఏఐ ప్రాచుర్యం పొందుతున్న పరిస్థితులలో ఎదురయ్యే ఒత్తిడిలు, ఆందోళనల నుండి విముక్తి పొంది ప్రశాంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి యోగ విద్య తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉన్నతమైన జీవనశైలిని, సంతృప్తికరమైన జీవితాన్ని ప్రసాదించే యోగాసనాలను ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలు ఆచరించాలని ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు అయిన ఆవుల శ్రీనివాస్ యోగాలో ముఖ్యమైన ఆసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రధానమైన సూర్య నమస్కారాల్లో భాగంగా 12ఆసనాలను, ఇతర ఆసనాలను స్వయంగా పర్యవేక్షించి యోగా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సులభమైన రీతిలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురయ్య, డాక్టర్ అరవింద స్వామి, ఎం.ఎం. మూర్తి, డాక్టర్ దివాకర్, రామస్వామి గౌడ్, బండా వివేకానందం, సమ్మయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ విజయ ప్రకాష్ రెడ్డి, మనోహర్, అశోక్ రావు, గాజుల సంపత్, రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల స్ఫూర్తి ప్రధాత డాక్టర్ జయశంకర్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 (ప్రభాతవార్త) :**
తెలంగాణా ప్రజలస్ఫూర్తి ప్రధాత డాక్టర్ కే.జయశంకర్" అని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు, విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన, బి.సి.సెల్ కార్యాలయంలో నిర్వహించిన "డాక్టర్ కే.జయశంకర్ వర్ధంతి సమావేశంలో" ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణా రాష్ట్ర సాధనకు ఆయన తన జీవిత పర్యంతం కృషి చేశారన్నారు. సిద్ధాంత కర్తగా అన్నివర్గాల మద్దతు కూడా కట్టుకోవటంలో ఆయన చూపిన దూరదృష్టిని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ఒక గొప్ప



రూపునిచ్చారు. గౌరవ అతిదిగా పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎం.స్వర్ణలత, వనతి గృహాల అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుజాత, సెరికల్చర్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ కే.సుజాతతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు, డాక్టర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# టీజీ ఎడ్‌సెట్-2025 ఫలితాలలో 96.38శాతం ఉత్తీర్ణత

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 (ప్రభాతవార్త) :**




టీజీ ఎడ్‌సెట్-25 ఫలితాలను హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, టీజీ ఎడ్‌సెట్-25 చైర్మన్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, టీజీ ఎడ్‌సెట్-25 కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డితో కలిసి 21వ తేది మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ ఫలితాలలో 96.38 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డీన్, ఆచార్య ఎన్.రామనాథ్‌కిషన్, ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ లు ఆచార్య పురుషోత్తం, ఆచార్య మహమూద్, ఉన్నత విద్యమండలి సెక్రటరీ ఆచార్య శ్రీరాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఎన్‌జీవో సంఘం ఎన్నికలలో నవీన్,తిరుపతి పానెల్ విజయం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 (ప్రభాతవార్త) :**



కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘాల ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు, నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘాల ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా బి.నవీన్ కుమార్ తన ప్రత్యర్థి జి.నిరంజన్ పై, వైస్ ప్రెసిడెంట్‌గా యూనస్ మహమ్మద్ తన ప్రత్యర్థి పి.భాస్కర్‌పై, జనరల్ సెక్రటరీగా వి.తిరుపతి తన ప్రత్యర్థి అక్రంఅహ్మద్ సయ్యద్‌పై, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్)గా ఎ.సతీష్ బాబు తన ప్రత్యర్థి బి.రాజుపై, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్)గా టి. ప్రభాకర్ తమ ప్రత్యర్థులు జి.మధుకర్, పి.సుశీల్‌పై, జాయింట్ సెక్రటరీ (మహిళా)గా బి. కృష్ణవేణి తమ ప్రత్యర్థి . దేవమ్మ, గౌసియ బేగంపై, ట్రెజరర్‌గా టి. దామోదర్ తన ప్రత్యర్థి ప్రవీణ్ కుమార్ పై విజయం సాధించినట్లు, వీరు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని ఆచార్య రాజేందర్ వెల్లడించారు. నవీన్, తిరుపతి లకు మరియు వారి ప్యానెల్ కు పలువురు బోధన బోధనేతర సిబ్బంది అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు

# కేయూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 (ప్రభాతవార్త) :**
నాల్గవ తరగతి ఉద్యోగులసంఘం ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా పి. గుమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా పి. అంకుష్ (ఏకగ్రీవం), జనరల్ సెక్రటరీగా బి.మొగిలి (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్)గా మహమద్ వలీపాష, జాయింట్ సెక్రటరీ (మహిళా)గా జి. మల్లికాంబ (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్)గా ఎన్. అయిలయ్య, ట్రెజరర్‌గా టి. తిరుమల్ శ్రీనివాస్ సింగ్ ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ వెల్లడించారు. పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు వీరిని అభినందించారు. లెక్కింపు ప్రక్రియ లో పలువురు సహాయ రిజిస్ట్రార్‌లు, లైబ్రరీ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. వీరిని రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ అభినందించారు.



# సఖి అవగాహనా కార్యక్రమము

కాజీపేట, 21 జూన్ ,ప్రభాత వార్త



కుమ్మరిగూడెం గ్రామం, కాజిపేట్ మండలం, హనుమకొండ, కమ్యూనిటీ హాల్లో మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి అడ్మిన్ మేడం హైమావతి, కేస్ వర్కర్ భారతి ,పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది.ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో ఆర్పీలు, ఎస్ హెచ్ జి,గ్రూప్ మెంబర్స్ పాల్గొన్నారు.

# క్యూ సి ల్యాబ్ ను తనిఖీ చేసిన కమిషనర్ చాహత్ బాజ్ పాయి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



బల్దియా ఆధ్వర్యంలో బాలసముద్రంలో నిర్వహిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ను కమిషనర్చాహత్ బాజ్ పాయి శనివారం సాయంత్రం సందర్శించారు. బల్దియా ద్వారా గ్రేటర్ నగరవ్యాప్తంగా నిర్మించిన సీసీ రోడ్లు మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనుల నాణ్యతను యంత్రాల ద్వారా పరీక్షి ంచే ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి అభివృద్ధి పని నాణ్యతను పరీక్షి ంచాలని సందర్భంగా అధికారులను కోరారు. అనంతరం 31 డివిజన్లోని గాయత్రి కాలనీలో కొత్తగా రోడ్లను నిర్మించుటకు సమర్పించిన ప్రతిపాదనలను ఈ సందర్భంగాకమిషనర్ పరిశీలించారు .కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డీఈ కార్తీక్ రెడ్డి, ఏఈలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యోగాతో ఆరోగ్యకరమైన జీవనం

పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి రోజు వారి కార్యక్రమాల్లో యోగాను భాగం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడుపవచ్చు నని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశా ల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో పలు యోగసనాలు వేయించి ఆయన యోగా ప్రాముఖ్యతపై వివరించారు. యోగా చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెరుగుపడటంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. శారీరకంగా, మానసికంగా దృడంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.అనిల్కుమార్, బి.సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు

# ప్రతియ జీవన విధానం యోగా

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 ప్రభాతవార్త :



భారతీయ జీవన విధానం యోగ" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, యోగాసెంటర్ సంయక్త నిర్వహణలో, జాతీయసేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అద్యక్షతన, విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలోని బాస్కెట్ బాల్ కోర్టులో నిర్వహించిన "అంతర్జాతీయ యోగా దినోత్సవం" కు ముఖ్య అతిదిగా విచేసి బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులును ఉద్దేశించి ప్రసంగించారు, యోగా ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తించింది అన్నారు. వయస్సు, ప్రాంతం, మతం, లింగ బేధం లేకుండా ప్రతీఒక్కరు యోగాను తమ జీవన విధానంలో అంతర్భంగమగా చేయాలనీ, శారిరిక, మానసిక శక్తి కేవలం యోగా ద్వారానే సాధ్యంమన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, కే.అనితారెడ్డి, యోగ సెంటర్ డైరెక్టర్ ఆచార్య ఎస్.జ్యోతి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, యోగా గురువు సంజీవ్ యోగా చేపించారు, ప్రాణాయామం, ధ్యానం యొక్క ప్రాధాన్యత వివరించారు, అదే విధంగా విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయంలో మెంబెర్ ఇంచార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి అద్వర్యంలో, కేంద్ర గ్రంధాలయం లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో, యోగ ట్రైనర్ ఆర్. గీతావాణి, ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ అద్వర్యం లో కళాశాల లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ఏకం యోగా గురువు పి. రాము విద్యార్థులు చేత యోగా చేపించారు, నిత్య జీవితం యోగ ప్రాధాన్యత వివరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడివో

పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపిడివో మాలోతు శంకర్నాయక్ శనివారం పరిశీలించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో శనివారం ముగ్గు పోసుకున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన తర్వాత ముగ్గు పోసుకోవాలని ఎంపిడివో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శేషు, కార్యదర్శి రఘుపతి, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్, బాసాని, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పిని కలిసిన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ డీఎస్పీగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను శనివారం మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీని శాలువాతో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అయిత శకుంతల, తదితరులు ఉన్నారు.

వరంగల్ వార్త

# ఘనంగా యోగా దినోత్సవం

భీమదేవరపల్లి జూన్ 21 ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవంబ బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున ముల్కనూర్ క్రీడా ప్రాంగణంలో యోగా దినోత్సవం ను బిజెపి కార్యకర్తల ఏర్పాటు చేయగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 21న ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటారని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటూ ప్రతిపాదించగా ఈ తీర్మానానికి 1093 ఐక్య సమితి ప్రతినిధుల్లో 1075 మంది మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. భద్రత కమిషన్ లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం అమెరికా ఇంగ్లాండ్ చైనా ఫ్రెండ్స్ రష్యా వండి దేశాలు ఈ తీర్మానానికి సహాయ ప్రతినిధులుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమరయ్య లక్ష్మయ్య శ్రీధర్, రానా ప్రతాప్ సిద్ధమల్ల రమేష్ ఊసకోయలకిషన్ వికాస్ వికాస్ రాజేందర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# మెడికవర్ హాస్పిటల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో, జూన్ 21 ,ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఇన్స్ట్రక్టర్లు పలు ఆసనాలు ప్రాణాయామాలను చూపించి వాటి ప్రయోజనాలను, యోగా ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ఎలా ఉపయోగపడుతుందో! వివరించారు. ఈ సందర్భంగా సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయాలి. ఇది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. యోగా జీవనశైలిలో భాగం కావాలని, పేర్కొన్నారు.సందర్భంగా వైద్యులు, ఈ నర్సులు, ఉద్యోగులు పాల్గొని యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లో రూ.153.47 కోట్ల రైతు భరోసా నిధులు జమ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ప్రభాత వార్త

రైతులకు పెట్టుబడి సాయం అందించి తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తున్నదని, దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో 1,52,975 మంది రైతులకు రూ..153.47 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# యోగాతోనే ప్రశాంతత

**- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి**

*జనగామ రూరల్, జూన్ 21 ప్రభాతవార్త :*

యోగాతోనే ఆరోగ్యంగా ఉంటామని, ప్రశాంతత చేకూరుతుందని జనగామ మండలం చౌడారం గ్రామ కస్తూర్బాపాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.రాణి అన్నారు. శనివారం జనగామ మండలంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలు యోగాసనాలు వేసి అబ్బురపరిచారు. అనారోగ్య సమస్యలు దరిచేరకుండా, పరిపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యానికికి ప్రతి ఒక్కరూ యోగ చేయడమే అత్యుత్తమైందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం యోగాను శక్తివంతమైన



సాధనంగా ప్రోత్సహించేలా ప్రపంచ మానవాళి ఆరోగ్య సంరక్షణలో యోగా ప్రాధాన్య తను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఓ) గుర్తించిందని, డబ్లుహెచ్ఓ నివేదిక ప్రకారం, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, మానసిక రుగ్మతలు శారీరక శ్రమ లేకపోవడం,



ఒత్తిడివల్ల భారం పెరుగుతుందని వీటికి పరిష్కారంగా యోగా వంటి సాంప్రదాయ పద్ధతులను విద్యార్థినిలు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల రక్తపోటు తగ్గుతుందని, ఊపిరితిత్తు సామర్థ్యం పెరుగుతుందన్నారు. కీళ్లపట్టు పెరుగుతుందని, ఆందోళన, నిరాశ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాల ద్వారా తెలుస్తోందని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

*పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :*

శరీరాన్ని ఆరోగ్యంగా, మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగా అని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్ లో ప్రముఖ యోగా గురువు పెండ్లిరాజు అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. మహేందర్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక కళాయోగా, నేడు విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మనందరికీ గర్వకారణ మన్నారు. శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమన్నారు. జిల్లా అధికార



ప్రతినిధి కడుదుల నిరంజన్‌రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ , దుంపల సంపత్, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## మాదకద్రవ్యాల నిరోధకం అవగాహన ఎస్ఐ నగేష్



*నర్మెట, జూన్ 21 ప్రభాతవార్త :*

మాదక ద్రవ్యాల నిరోధకం వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆదర్శ పాఠశాలలో 9,10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై నైనాల నగేష్ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసవడం వలన వారి సమయం, ఆరోగ్యం వృధా చేసుకుంటున్నారన్నారు. గంజాయి సరఫరా చేసినా, సేవించిన వారి గురించి తక్షణమే 1908 నంబర్‌కు కాల్‌చేసి తెలియపరచగలరన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై రోహిత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాదినోత్సవం నిత్యసాధన సమితి ర్యాలీ

*జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :*




యోగా దినోత్సవం సందర్భంగా నిత్యసాధన సమితి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఏకశిల పబ్లిక్‌స్కూల్ నుంచి నెహ్రూపార్కు వరకు నిత్యసాధన సమితి సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురూజీ లక్ష్మయ్య, గురూజీ రాజు, గురూజీ వైకుంతం, ఉల్లెంగల వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అంజయ్య, సత్తయ్య, శ్రీనివాస్, యాదగిరి, వెంకన్న, సాయిరాజు, మాతాజీలు హేమ, గోదాల రమాదేవి వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుస్థాయిలో ఎంపీపీఎస్ పాఠశాల అడ్మీషన్లు

*రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :*



గ్రామస్తుల ఉపాధ్యాయుల సహకారంతో మండలంలోని ఖిలాషాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి నూతనంగా 126మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలేటి యాదవరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సర సుమారు 44మంది విద్యను అభ్యసిస్తున్నారని, నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులతో కలిపితే మొత్తం 170విద్యార్థులు ఉన్నారని తెలియజేశారు. కొంతమంది విద్యార్థులు చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పాఠశాలలో తరగతి గదుల కొరత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని శనివారం నుండి పాఠశాలలో అడ్మిషన్లు నిలిపివేస్తున్నట్లు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం

*నర్మెట, జూన్ 21 ప్రభాతవార్త :*



శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగ నర్మెట మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రతి ఒక్కరూ యోగాచేయాలని, మానసిక, శారీరక ఉపశమనం పొందవచ్చునని నీలం వేణుసూచించారు. బిజెపి మండలశాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుల్తానా కరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత దేవి, అంగన్వాడీ టీచర్లు రజిత , శోభ, స్వరూప, విజయలక్ష్మి, సుజన ఆశావర్కర్లు శ్వేత, మంగ, శ్యామల, చంద్రకళ, ఉపాధ్యాయబృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్‌స్కూల్‌లో యోగాదినోత్సవం



*రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :*

మనమని వెల్ది మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మారపాక రాజయ్య, వాసుదేవ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ గడ్డం జయశ్రీ మాట్లాడుతూ యోగా అనేది శరీరానికే కాకుండా మానసికంగా కూడా ఉపయోగపడుతుందని, తద్వారా మనిషి సంపూర్ణ ఎదుగుదలకు యోగ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లం శ్రీధర్, తుమ్మ రవి, రామకృష్ణస్వామి, రుద్రమదేవి, పార్వతి, సౌజన్య ప్రియ, షహనా సుల్తానా, శశి కుమారి, సురేఖ, మాలతి, లలిత, వసంత మాధురి, బాలరాజు పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యం.. ఆనందం

*బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :*



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోచన్నపేట శివాలయంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో శనివారం యోగా నిర్వహించారు. అలాగే నరేంద్ర మోడీ పదకొండ సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి తెలియజేస్తూ గ్రామంలో ఉన్న ప్రజలకు కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, బిజెపి మండల కన్వీనర్ గణేష్, నాయకులు రవీంద్ర చారి, వెంకటేష్, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ రన్‌ను విజయవంతం చేయాలి

*జనగామ కల్చరల్, జూన్ 21 ప్రభాతవార్త :*

జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్ రెడ్డిజనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీన ఉదయం 6:30గంటలకు నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి) వరకు ఒలంపిక్‌రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ రన్ కార్యక్రమంలో యువత క్రీడాకారులు క్రీడా అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



*రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :*

బడిఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య సమకూర్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని కన్నయ్యపల్లి గ్రామాలోని అంగన్వాడి సెంటర్లో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్‌తో కలిసి చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు నాణ్యమైన పాలు, గుడ్లు అందిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, లోనే శ్రావణ్ కుమార్, గొరిగే రవి, లక్ష్మారెడ్డి, భాషపాక కుమారు, నలుగురు ఉపేందర్, మంతపూర్ అనిల్, గంధ మల్ల నరసింగరావు, పొన్నం కుమార్, లోనే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీపీ ఉద్యోగసంఘాల రాష్ట్రనేతల సమావేశం

*బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ అన్ని ఉద్యోగ సంఘాలు జేఏసీ ఏర్పాటు విధంగా నేడు హైద్రాబాద్‌లో సమావేశం ఏర్పాటు అవుతున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ యూనైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రబాకర్, మురళి, శ్రీనివాస్ వెల్లడించారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సుమారు 50వేలమంది ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న దిశగా సంఘాలన్నీ ఏకం కావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా కారోబార్, బిల్ కలెక్టర్లను యాధావిధిగా కారోబార్ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జీవో 51 నుంచి వారిని మినహాయింపు చేయాలని, వారందరికి ప్రత్యేక స్టేటస్ ఇచ్చి గ్రీన్ చానల్ ద్వార నెలనెలా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతీ ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ మేరకు సంఘం నుంచి 10 మంది వరకు నాయకులు హజరు కావాలని కోరారు. హైద్రాబాద్ లోని ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న సమావేశ మందిరంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు.

# 25న వరంగల్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలి

నర్సంపేట,జూన్ 21, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ఆదివాసి హక్కుల శాంతి చర్చలు అనే అంశంపై ఈనెల 25న వరంగల్లోని అబ్బూసు ఫంక్షన్ హాల్‌లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక నర్సంపేట న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, గట్టికృష్ణ, జక్కుల తిరుపతిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల్లో జీవించే హక్కును గ్యారెంటీ చేసిందన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం వాక్షవాతంత్రపు హక్కును గ్యారెంటీ



చేసింది దేశ పౌరులు తమ రాజకీయ భావాలను హక్కులను స్వేచ్చగా ప్రకటించడానికి ప్రచారం చేసుకోవడానికి అనుమతినిచ్చిందన్నారు. ఈ దేశ మూలవాస్తు అయినటువంటి ఆదివాసి ప్రజల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదవ ఆరవ షెడ్యూల్ను పూర్వపక్షం చేస్తూ కేంద్రప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం విధివిధాలను రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు (ఏఐకెఎంఎస్) భీమ గాని మల్లన్న, ఐలన్న, భారత కార్మిక సంఘాల సమైక్య ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్కా, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు అభి ఏఐకెఎంఎస్ నాయకులు రాజు, ఐఎఫ్‌టియు నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## సేవాలాల్ మహాసభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 26న హైదరాబాద్‌లో జరిగే మహాసభల వాల్‌పోస్టర్లను చెన్నారావుపేటలో జిల్లా అధ్యక్షులు మాలోతు సంతోష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. 12 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని మంత్రి వర్గంలో ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే మైదాన ప్రాంతంలో ఐటిడిఎలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నూతన మండల కమిటి అధ్యక్షులుగా గుగులోతు రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మూడు రమేష్‌నాయక్, గుగులోతు వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్‌సార్‌కు ఘన నివాళి

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌సార్‌కు బిఆర్ఎస్ పార్టీ పట్టణ శ్రేణులు ఘన నివాళ్లర్పించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసిఆర్‌తో కలిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర నలుమూలలా గ్రామ గ్రామాన ఉద్యమ ఆకాంక్షను తెలిపేలా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, అప్పాల సుదర్శన్, మాజీ కౌన్సిలర్లు, నాగిశెట్టి ప్రసాద్, దేవోజు సదానందం, వాసం సాంబయ్య, మహబూబ్‌పాషా, గందె చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు నాగిరెడ్డి రవి, సాలన్న, పార్టీ నాయకులు మంద ప్రసాద్, దొమ్మటి సంతోష్, బగ్గి రాజు, దోవోజు హేమంత్, నల్ల రవీందర్, కాలే రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రోజురోజుకు ఉధృతం అవుతున్న బీసీ సభ్యత నమోదు కార్యక్రమం

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త

వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో రోజురోజుకు బీసీ సభ్యత నమోదు కార్యక్రమం ఉధృతం అవుతుంది. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శనివారం యువ నాయకుడు గుడికందుల సంతోష్ అధ్యక్షతన వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వంగ రవి యాదత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణ కులాలు రాజాన్ని ఏలుతూ బీసీలను అణగదొక్కుతున్నారన్నారు. 56శాతం ఉన్న బీసీలను 42శాతినికి పరిమితం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో ఓట్లు వేయించుకొని ప్రభుత్వ పలాలను మాత్రం అగ్రవర్ణాలకు అందిస్తుందన్నారు. రిజర్వేషన్ విషయానికి వస్తే కూడా ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు పరచకుండా వారికి అనుకూలంగా మార్చుకొని బీసీ నాయకుల రిజర్వేషన్లను కూడా అగ్రవర్ణ కులాలే అనుభవిస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలువేరు రవీందర్, కొక్కు అశోక్, నర్సంపేట నాయకులు బండి రాజు, శంకేసీ నరేష్, బండి రవి, కాటా స్వామి, మొగిలిచెర్ల ప్రశాంత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గొల్లబామతండాలో అవగాహన సదస్సు

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని గొల్లబామతండ గ్రామంలో శనివారం ట్రైబల్ కమ్యూనిటిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న గిరిజనుల కోసం అమలవుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై వారికి తెలిపేందుకు గాను ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య, ఆరోగ్యం, బ్యాంకింగ్, వ్యవసాయం,తో పాటు వివిధ పథకాలు ఎలా వినియోగించుకోవాలో వారికి ఆయా శాఖల అధికారులు వివరించారు. ఇందులో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ జేడిఎ డా.బాలకృష్ణ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గొల్లబామతండా ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. గిరిజనులకు వంద శాతం పథకాలను అందించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్న తమను సంప్రదించాలన్నారు. తహసీల్దార్ హమీద్‌అలీ, ఎంపిడివో శ్రీవాణి, పశువైద్యాధికారి మంజిలాల్, ఏవో గోపాల్‌రెడ్డి, ఐసిడిఎస్ సూర్‌వైజర్ రాధ, సీహెచ్‌వో భద్రయ్య, ఎంఆర్ఐ రషీద్, ఏపీవో అరుణతో పాటు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శనివారం భూమిపూజ చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయి. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతి కార్యదర్శి నాసం వీరన్న, నాయకులు, స్థానికులు, చాపల మధు, పూస కుమారస్వామి, గుంటి కుమారస్వామి, చంద్రు, మల్లయ్య, పెండ్లి రాజు, వెలుగొండ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో ముగిసిన వర్క్‌షాప్

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు కొనసాగిన వర్క్‌షాపు ముగిసినట్లు విభాగాధిపతి డా.సంధ్యారాణి తెలిపారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పీసీబీ) అనే అంశంపై విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించడం జరిగిందన్నారు. పిసిబి డిజైన్ తయారి విధానం పరిక్షా విధానాలను, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ వర్క్‌షాపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం మరిన్ని వర్క్‌షాపులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణకు కృషి చేయాలి

-వైద్యాధికారి డా.సరోజ

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



వర్షాకాలం ఆరంభ:లో వచ్చే డయేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డా.సరోజ అన్నారు. స్టాప్ డయేరియా అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జులై 31 వరకు వర్షాకాలం ఆరంభంలో చిన్న పిల్లలు పెద్దలు, డయేరియా బారిన పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి వడపోసిన త్రాగునీరు త్రాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని, వాంతులు, విరేచనాలు అయితే వెంటనే ప్రభుత్వం దావఖానలో సంప్రదించాలని అన్నారు. వ్యాధి భారిన పడిన వారికి తరుచుగా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని, జింక్ ఇవ్వడం వలన వ్యాది నుండి త్వరగా కోలుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాధికారి బాలకృష్ణ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన నర్సంపేట డిపో మేనేజర్

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



నూతన బస్సు సర్వీసులను నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం ప్రారంభించారు. నర్సంపేట డిపో నుండి ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు కేసముద్రం, నెల్లికుదురు–తొర్రూరు, దబ్బీర్‌పేట గ్రామాలకు పల్లె వెలుగు సర్వీసులు, నర్సంపేట నుండి హన్మకొండకి ఉదయం 5:45, 7గంటల వరకు మొదటి ట్రిప్పు నుండి ప్రతి గంట పదిహేను నిమిషాలకు ఒక డిలాక్స్ బస్సు సర్వీసును నడుపనున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఇట్టి సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధులు ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాపిడ్ టెస్టు లు నిర్వహిస్తూ తక్షణ వైద్య అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డులలో మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. తన అనుమతి లేకుండా సిబ్బందికి డిప్యూటేషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టిబి ముక్త్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ డా నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డీఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మాస్టర్ మైండ్ స్కూల్ లో యోగా డే

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా డే సందర్భంగా శనివారం భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్లో యోగ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ భూపాల్ పల్లి మండలం అధ్యక్షులు దొంగల రాజేందర్ హాజరై విద్యార్థులకు యోగ ఆసనాలు శ్వాస మీద ధ్యాస పెట్టి నిత్యం ధ్యానం ఎలా చేయాలో శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం దొంగల రాజేందర్ మాట్లాడుతూ పిరమిడ్ స్పిరిచువల్ అర్బన్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి విద్యార్థులకు యోగా శిక్షణ ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. చిన్న వయసు నుండే విద్యార్థులకు యోగా ధ్యానం నేర్పించినట్లయితే విద్యార్థులు శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు అభ్యసించే విద్యలో విద్యార్థులు విజయవంతంగా రాణించగలుగుతారని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు చిన్న వయసు నుండే యోగా ధ్యానం నేర్పించాలని అన్నారు. ప్రతి స్కూల్లో నిత్యం యోగా ధ్యానం నేర్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు యువత ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆధ్యాత్మిక అభివృద్ధి వల్ల రాష్ట్రం దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బిజెపి మండల అధ్యక్షులు పులిగుజ్జ రాజు, మాస్టర్ మైండ్ స్కూల్ ఉపాధ్యాయులు సరిత, ఉమా, పార్వతి తదితరులు పాల్గొన్నారు

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

గణపురం జూన్ 21 ప్రభాతవార్త




మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్, యోగా శిక్షకురాలు బానోతు రజిత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగా విశిష్టతను తెలియజేసి ప్రాణాయామం, ఉచ్వాస నిచ్వాసాలు, ఆసనాలు మొదలగు యోగా క్రియలు విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఈ యోగా మానసిక క్షేమం ,వెల్నెస్ అభ్యాసాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం ద్వారా భారతదేశ ఖ్యాతి పెరుగుతుందని యోగా అనేది వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపమని, సర్వ ధర్మాలకు చెందిన ఒక ఆరోగ్య శాస్త్రము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు పి.ఇ.టి లు రమేష్,రజిత తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఆవరణలో యోగ డే

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఆవరణలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ నాగరాజు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాసాచారి, బార్ అసోసియేషన్ కార్యవర్గం యోగ ఆసనాలు వేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## ప్రవేట్ సెక్యూరిటీ గార్డులకు అవకాశం కల్పించాలి

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

సింగరేణిలో గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను తిరిగి కొనసాగించాలని ఐఎఫ్టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డులుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న 47 మందిని నూతన కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్ పాతవారికి అవకాశం కల్పించాలని కోరారు. కొత్త టెండర్ దక్కించుకున్న గుత్తేదారు సింగరేణిలో గత కొంతకాలంగా అమలు చేస్తున్న విధానాన్ని కొనసాగించాలని సూచించారు. పాతవారిని కాకుండా కొత్తవారికి అవకాశం కల్పించి వారి పొట్ట కొట్టరాదని అన్నారు. కొత్తగా టెండర్ దక్కించుకున్న గుత్తేదారు పాత సెక్యూరిటీ గార్డ్లను నియమించుకొని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వెంకన్న హెచ్చరించారు.

## ఘనంగా పుల్లయ్య 5వ వర్ధంతి

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూ సీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గాదె పుల్లయ్య ఆశయాలను నేటి తరం కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకుడు గాదె పుల్లయ్య ఐదవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొరిమి రాజ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా గాదె పుల్లయ్య చిత్రపటానికి కొరిమి రాజ్ కుమార్, గాదె పుల్లయ్య సతీమణి వారి కుటుంబ సభ్యులు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలపై నిత్యం ఉద్యమించిన గాదె పుల్లయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. పుల్లయ్య కుటుంబానికి ఏఐటీయూసీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. మన మధ్యలో ఆయన లేకపోయినా ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏం విజేందర్, జి శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమౌళి, తోట రామ్ చందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తాళ్ల పోశం కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ సార్ వర్ధంతి

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయపు అధికారులు మరియు సిబ్బంది ఆయనకు చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు ఆయన అని అన్నారు. తెలంగాణ ఉద్యమం అనగానే ముందుగా స్ఫురించేది జయశంకర్ పేరు అని కొనియాడారు.

## ఫుడ్ స్టాల్ ను ప్రారంభించిన కమిషనర్

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా శనివారం మెప్మా ఆధ్వర్యంలో భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఫుడ్ స్టాల్ ని ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫుడ్ స్టాల్స్ ని ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధివిక్రయదారులో తయారు చేసినటువంటి ఫుడ్ పూర్తి రుచి, శుభ్రతతో కూడికున్నదని వీటిని ప్రజలు ఆదరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ వి రాజేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్ నిర్మల, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొనడం జరిగినది.

# మనసును ఆత్మను ఏకంచేసే ఏకైక సాధనం యోగా

**-స్థానికసంస్థల అదనపు**

**కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో**

*మహబూబాబాద్ బ్యూరో, జూన్21 ప్రభాతవార్త:*



ఆరోగ్యంగా, మానసిక ప్రశాంతతో జీవించేందుకు యోగాయే చక్కటి మార్గమని, మనసును ఆత్మను ఏకంచేసే ఏకైక సాధనం యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో భాగం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఆయుష్‌శాఖ, జిల్లావైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీ యోగాదినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా అటవిశాఖ అధికారి బత్తినివిశాల్, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రతిరోజు ప్రతిఒక్కరు కొద్దిసమయం కెటాయించి యోగా చేయడం వలన ఎన్నో అనారోగ్య, మానసిక ఆందోళన సమస్యల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రతిఒక్కరి జీవితంలో దినచర్యలో యోగా ఒకభాగం కావాలని అందుకు ప్రతిఒక్కరు యోగాను పాటించి ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత, రోగనిరోదకశక్తిని కూడ పెంచుతుందని అన్నారు. జిల్లా అటవిశాఖ అధికారి విశాల్ బత్తిని మాట్లాడుతు ఉరుకులు, పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి, ఆందోళనల నడుమ జీవనం సాగిస్తు ఉన్నారని, నిత్యం యోగా చేయడం వలన మానసిక ఉల్లాసం పొందడమే కాక మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, అందుకు ప్రతిఒక్కరు యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో జిల్లావైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, నాచురోపతి డాక్టర్ యశస్విని, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్‌కుమార్, యోగా ఇన్‌స్పెక్టర్ డాక్టర్ సేమసుందర్, ప్రియాంక, లావణ్య, కమల్, అనిల్, డిప్యూటీ మాస్ మీడియా కో ఆర్డినేటర్ రామకృష్ణ, తదితరులున్నారు.





## ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐయుకేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న**

*మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త జూన్ 22;*





కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం సాగు రైతులకు పంట రుణాలు అందించాలని, ఎకరాకు ఆహార పంట 25000 వాణిజ్య పంటలకు 35000 బ్యాంకు రుణం అందించాలని ఆయన కోరారు. కిసాన్ ఫసల్ బీమా యోజన, పంటల ఇన్సూరెన్స్ పథకాలను ప్రభుత్వాలే ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన దళిత ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాలని, వారిపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ఆయన అన్నారు.. రైతు భరోసా 10 ఎకరాల రైతు వరకు ఇవ్వాలని, రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన కోరారు. జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.........అనంతరం 15 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్.., ఉపాధ్యక్షులు ఊడుగుల రాములు పల్లెల పాపారావు ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టసహాయ కార్యదర్శులుగా ఈక బిక్షం, ఈరెల్లి కొమురయ్య కోశాధికారిగా జక్కుల యాకక్యార్యవర్గ సభ్యులుగా,ములుకూరి జగ్గన, బొమ్మగాని ఎల్లయ్య, గద్దల వెంకటయ్య, కురుసం రంగయ్య, కంగాల పాపయ్య, ముద్రపోయిన కొమ్మాలు, కావట్టి రమేష్,తుపాకుల వెంకన్న, లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతాంగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. 1)నకిలీ విత్తనాలు ఎరువులు పురుగు మందులను అరికట్టాలి. 2)10 ఎకరాల వరకు రైతు భరోసాలు ప్రతి రైతుకు అందించాలి రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలి. 3) వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణను ఆపాలి. 4) పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలిగించే నూతన విధానాన్ని ఉపసంహరించాలి. 5) పోడు రైతులకు పట్టాలి ఇవ్వాలి రైతంగంపై పెట్టిన ఆక్రమణ కేసులు ఎత్తివేయాలి. 6) జులై 9న గ్రామీణ భారత్ బంద్ విజయవంతంకై విస్తృత ప్రచారాన్ని సాగించాలి. 7) 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ 5000 ఇవ్వాలి. 8) రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి ఇంకా తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది..... ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్దతులను అవలంభించాలి

**-జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి జినుగు మరియన్న**

*మహబూబాబాద్ బ్యూరో, జూన్21 ప్రభాతవార్త:*



పంటల సాగులో మేలైన యాజమాన్య పద్దతులను అవలంభించి అధఙకదిగుబడులు సాధించి అభివృద్ధి సాధించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం ఐడిఓసిలోని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయంలో అయిల్‌ఫాం పంట సాగుపై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంటమార్పిడితో వరిపంటకు బదులు అయిల్‌ఫాం సాగు చేయించే విధంగా చర్యలు క్షేత్రస్థాయి అధికారులు చేపట్టాలన్నారు. జిల్లాలో అయిల్‌ఫామ్ సాగు చేస్తు పలువురు రైతులు ఎకరాకు లక్షరూపాయలకు పైగా ఆదాయాన్ని గడిస్తున్నారని సూచించారు. ప్రతిరైతు పొలంగట్లపై, పోలంచుట్టు, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్లతోటలలో అంతరపంట పంటలుగా, డాబాల మీద, ఇంటిముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక ఆదాయం బోర్లకింద ఆయిల్‌ఫాం, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలురకాల ఉద్యాన పంటలు సాగుచేయాలని, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు గడపగడపకు ఆయిల్‌ఫాం సాగు చేసుకొని ఆదాయం గడించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు ఉద్యాన అధికారులు ఎ.జె శాంతి ప్రియదర్శిని, ఆర్. శాంతిప్రియ, మానస, ఆఫీస్ సూపరిండెంట్ ఆర్. శ్రీనివాసరావు, ఎం.ఐ ఇంజనీరు జి. కరుణాకర్, ఎంపిపి జూనియర్ అసిస్టెంట్ కె. సుకన్య, జిల్లా ఆయిల్‌ఫాం ఫీల్డ్ అధికారులు వై.అనిల్, బి. శ్రీకాంత్, బి. కరుణాకర్, కె. రంజిత్, జి. చంద్రప్రకాశ్, జె. వెంకన్న, అఖిల్, జిల్లా ఎంఐ కంపెనీ ప్రతినిధులు బి. లశోక్, ఫినోలెక్స్, జి. ప్రసాద్‌బాబు, జైన్, జి. శరత్, కోఠారి, ఎం. అశోక్, కుమార్, కె. శంకర్, సిగ్నెట్, కె. అశోక్ మహింద్రా, ఇపిసి తదితరులున్నారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం!!!

**మండల విద్యాశాఖ అధికారిని గాదె. అనిత దేవి**

*మరిపెడ, జూన్ 21 ప్రభాతవార్త:*

యోగ తోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారిని గాదె. అనితాదేవి అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!ప్రతి ఒక్కరూ యోగ గురించి, దాని ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలన్నారు. జీవితంలో ఆహారము నిద్ర ఎంత అవసరమో శారీరక మానసిక వికాసానికి యోగ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థి దశలో నుండి యోగాను అభ్యసిస్తే భావి భారత పౌరులుగా తీర్చబడతారని అన్నారు. ఉదయము యోగను అభ్యసించి మీరు మీ పంచేంద్రియాలు జయించి పంచభూతాలను మీ అదుపులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మందాటి. రామచంద్ర, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారంలో లేమని ఎవరు అధైర్యపడవద్దు

**స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి**

**మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్.**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 21.*



అధికారంలో లేమని అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు.నేటి పరిస్థితిల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్యపడవద్దని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీల ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నుండి మొదలుకొని గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ధైర్యంగా ముందుకు సాగాలని, బయ్యారం మండలంలో సర్పంచ్, ఎంపీటీసీల స్థానాలను అధిక సంఖ్యలో గెలిపించే బాధ్యతను సవాలుగా తీసుకోవాలని,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించారు.త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బయ్యారం మండలంలోని అన్ని పంచాయతీ ల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కే ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని,రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతు భరోసా పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని, వృద్దులకు, వితంతువులకు 4 వేల పెన్షన్,దివ్యాంగులకు 6 వేల పెన్షన్,మహిళలకు ప్రతీ నెల ఖాతాలో 2500 జమ,పెళ్ళైన ఆడపిల్లకు తులం బంగారం,పేదలకు పది లక్షల రూపాయల ఆరోగ్య భీమా,తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం,గౌరవ భృతి,రైతులకు,కౌలు రైతులకు 15వేల రూపాయలు,రేషన్ డీలర్లకు 5వేలగౌరవ వేతనం లాంటి ఎన్నో హామీలు హామీలకే పరిమితమయ్యాయని,నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌతుందని అప్పటివరకు నాయకులు,కార్యకర్తలు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ సీనియర్ నాయకులు వన్నం రామారావు**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 21.*

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మండల బిజెపి సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు.శనివారం వికసిత్ భారత్ సంకల్ప లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సుపరిపాలనపై మాట్లాడుతు దేశంలో ఎలాంటి స్కాములు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించి పేదల సంక్షేమానికి 11 ఏళ్లుగా సేవలందిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తాన్నరన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల స్థాయిలో పోటీ చేసే భాజపా అభ్యర్థులు గెలుపొందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన కాంగ్రెస్ నాయకులు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ప్రభాతవార్త జూన్ 21;*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకతగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు పత్రాలను లబ్ధిదారులకు 27 వార్డ్ ఇన్చార్జి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీను ఆధ్వర్యంలో అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమం లో ఎస్టీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గూగులోతు వెంకట్ , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్ ,ఎడ్ల రమేష్, చెన్న సీతారాములు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, లబ్దిదారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి అభ్యున్నతికి కృషి చేయాలి

*గార్ల, జూన్21 ప్రభాతవార్త:*



గొల్ల, కురుమల అభ్యున్నతి కోసం యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేయాలని గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎడ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెండవ విడత గొర్రెల పంపిణి చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చి హమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిగ్రామంలో 10ఎకరాల భూమిని కెటాయించాలని, 50యేండ్లు నిండిన గొల్లకురుమలకు వృద్దాప్య పించన్ అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు 10లక్షల రూపాయలు ఎక్సిగ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐక్యంగా ఉంటు అభ్యున్నతిని సాధిస్తు అన్నిరంగాల్లో ముందుండాలని కోరారు. ఆదివారం జిల్లాకేంద్రంలో ఆదివారం జరుగనున్న సంఘం జిల్లా మూడవ మహసభను జయప్రదం చేయాని ఆయన కోరారు. అనంతరం సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అద్యక్షులుగా వడ్డెపూడి మల్లయ్య, కార్యదర్శిగా పరిటాల కొండల్, కమిటి సభ్యులుగా దాసరి వీరయ్య, జడచిన్న శ్రీను, పర్వేష్, వేణు, ఏడుకొండలు, తదితరులున్నారు.

## మనసు ఆత్మను ఏకం చేసే మానసిక ఆరోగ్య సాధనమే యోగా

*గార్ల, జూన్21 ప్రభాతవార్త:*

తనువు, మనసు, ఆత్మను ఏకంచేసి మానవ శరీరాన్ని మానసికంగా ఆరోగ్యంగా ఉంచే గొప్ప సాధనమే యోగా అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సూర్యం అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్బంగా మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో యోగా ఆసనాలను చేపించి యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముల్కనూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆద్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో గ్రామప్రజలు, విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి యోగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఈకంప్యూటర్ యుగంలో ఉరుకులు పరుగుల జీవితంలో ఆరోగ్యం గూర్చి మరిచిపోతున్నారని, ఆరోగ్యం చక్కగా ఉంటే డబ్బులేకున్నా కోటీశ్వరుడేనని అన్నారు. జీవాత్మను పరమాత్మతో అనుసందానించే ప్రక్రీయ మానసిక ఒత్తిళ్ళను దూరం చేస్తూ మానసిక ఉల్లాసం, ఆనందాన్ని శారీరక సంపదనిచ్చె దివ్య ఔషదమే యోగా అనిఅన్నారు. నిత్యం కుటుంబ పోషణ జీవితంలో ఎదురువతున్న సమస్యలు, మానసిక ఆందోళన యోగాతో పటాపంచల్ అవుతాయని యోగాను నిత్యజీవితంలో భాగం కావాలని, ఆహార నియమాలు పాటిస్తు క్రమం తప్పక నిత్యం యోగా చేయడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు దూరం చేసుకోవచ్చుని ఆయన సూచించారు. యువత, పిల్లలు అందరు నిత్యం తప్పక యోగాను చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో యోగశిక్షకురాలు యశోద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, హెచ్ఈఓ శ్రీహరి, హెచ్వి విజయలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ కుమార్, రాందాస్, ల్యాబ్టెక్నిషియన్ ప్రేమ్సాగర్, ఎంఎల్హెచ్పి అనిత, ఎంపిహెచ్ఎ(ఎఫ్) నిర్మల, ఓఎస్ గోవింద్, ఆశావర్కర్లు, హైమావతి, అరుణ, గ్రామపంచాయితీ సెక్రటరీ కబ్బాకుల రామకృష్ణ, సిబ్బంది దస్తగిరి, తదితరులున్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమించుకున్న నిరుపేద కుటుంబాలు

*తొర్రూరు జూన్ 21 ప్రభాతవార్త*

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బా తండా సమీపాన నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేద కుటుంబాలు శనివారం అక్రమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దిశిలీ తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ దశలవారీగా అర్హులైన పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక దుబ్బ తండా వద్ద 280 ఇండ్లను నిర్మించి పేదలకు ఇండ్లు పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని గత మూడు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు, వంట వార్పు వంటి నిరసన కార్యక్రమాలను చేసినా కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో పేదల పట్ల వారికి చిత్తశుద్ధి లేదన్నారు మాకు గూడు కావాలని ఆవాసం కోసం నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం అంటున్నామని మహిళలు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు మాకు ఇల్లు ఇస్తారని వారిపై పూర్తి నమ్మకం విశ్వాసం ఉందని మా బాధలను అర్థం చేసుకొని మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని కోరారు..విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ స్థానిక సీఐ గణేష్ లు డబల్ బెడ్ రూమ్ ల వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేదలకు అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు. దీంతో ఆందోళన విరమించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

*చిన్నగూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలో పలు ప్రాంతాలలో యోగా దినోత్సవం జరుపుకున్నారు మండల పరిషత్ అధికారులు మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి యోగాసనాలు వేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామారావు ఎంపీ ఓ ఏపీ ఓ వివిధ పంచాయతీ స్థాయి అధికారులు మరియు కార్యాలయం పాల్గొన్నారుఅదేవిధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శ్రీబీళీ చిన్నగూడూరు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రెహమాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనేది శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు శాంతిని ప్రసాదించేదిగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుగుణాకర్ నాగేశ్వరరావు సతీష్ అబ్దుల్లా వెంకట్రాం నరసయ్య వెంకన్న జక్కి నాగేశ్వర్ విమల షమీం సుల్తానా ప్రసాద్ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొలకలు, రాగి జావా అందించిన వార్డెన్ వేణు సింగ్

*చిట్యాల, జూన్ 21 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈవారం ఘనంగా నిర్వహించారు. యోగ సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్ వేణు సింగ్ యోగలో పాల్గొన్న వ్యక్తులకు మొలకలు, రాగి జావా అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వేణు సింగ్ సేవలకు యోగదారులందరూ వార్డెన్ కు కృతజ్ఞతలు తెలిపారు. యోగాలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై యోగ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

*నెల్లికుదురు,జూన్ 21, ప్రభాతవార్త*



అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లతో స్వంతింటి కళ నెరవేరాలనే కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం మేరకు మానుకోట శాశనసభ్యులు డా.మురళినాయక్ ఆదేశాలతో మండలంలోని రత్తిరాంతండాలో పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 21 మంది లబ్దిదారులకు ముగ్గుపోసి పనులను ప్రారంబించినట్లు డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారం మండలంలోని రత్తిరాంతండాలో కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్దానిక నాయకులు,ప్రజలతో కలిసి లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....గత బిఆర్ఎస్ పదిసంవత్సరాల్లో ఏ ఒక్క పేదోనికి ఇండ్లు రాలేదన్నారు.నేడు ప్రతి పోదొడికి ఇండ్లు వస్తుండటంతో లబ్దిదారుల్లో ఆనందం చూస్తున్నామన్నారు.ప్రస్తుతం మండలానికి వచ్చిన 35వందల ఇండ్లతోపాటు మరో 1వెయ్యి ఇండ్లను ఎమ్మెల్యే అధనంగా ఇస్తామన్నందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుతున్నామని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోని కళ నేరవేరుతుందనేని నేడు చూసితీరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అద్యక్షులు సురేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి రవితేజ,ఏఎంసి డైరెక్టర్ బాస్కర్ నాయక్,మోహన్‌నాయక్,దేశిరామ్,దేవేందర్,వెంకన్న,రమేష్,చిన్న,నెహ్రు,వెంకన్న,గోపి,ఇందు,రాజేందర్,బొజ్జుఎ,శంకర్,లక్ష్మ,సతీష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 6వ తరగతిలో ప్రవేశాలు జరిగేలా చూడాలి

*నెల్లికుదురు,జూన్ 21, ప్రభాతవార్త*



ప్రాథమిక పాఠశాలలు బలోపేత మై నిలదొక్కువాలంటే టిజిసెట్ ద్వార 5వ తరగతిలో ప్రవేశాలు కాకుండా 6వ తరగతిలో మాత్రమే ప్రవేశాల కొనసాగేలా చేస్తె బాగుంటు ందని మండలంలోని వావిలాల ప్రాథమికోన్నత పాఠశాల ఎచ్ఎం,తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాద్యాయ సంఘం (టిఎస్‌పిటిఏ) జిల్లా ఉపాధ్యక్షులు అడుప కరుణాకర్ సూచించారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ.....తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్సు టెస్టు (టిజిసెట్)ద్వార 5వ తరగతిలో ప్రవేశాలు తీసుకోవడంతో ఎక్కువ మంది తల్లితండ్రులు గురుకుల పాఠశాలల్లో చేర్పించడానికి మొగ్గు చూపుతారని,దీనితో పాఠశాలల్లో 5వ తరగతిల్లో అడ్మిషన్లు కాకుండా పోయ్యే ప్రమాధం పొంచి ఉందని ,ప్రాథమిక పాఠశాలలు నిలపడాలంటే 6వ తరగతిలో మాత్రమే అడ్మిషన్లు తీసుకోవడం మంచిదన్నారు. ఉపాద్యాయులు చంద్రశేఖర్, సంతోష్, నవీన్,ప్రవీణ్ కుమార్,కనీజ్ కుష్ఫుల్ వరా,రజని పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మార్కెట్ చైర్మన్ పరామర్శ

*తొర్రూరు జూన్ 21 ప్రభాతవార్త*

మండలంలోని గుర్తురు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పంజాల సోమయ్య కుటుంబాన్ని, ప్రమాదాలకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పంజాల రాజు, కాకర్ల శ్రీకాంత్ కుటుంబాలను తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి శనివారం పరామర్శించి ,ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ శ్రీనివాస్ ,సోమ సత్తయ్య , ముత్యం అన్వేష్ గౌడ్ ,పంజాల శంకర్,సింగారం చందర్, గున్నర ఉప్పలయ్య, గట్టు సాయి శ్రీనివాస పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల ముగ్గుల సందడి

## కాంగ్రెస్ నాయకుల హడావిడి

### స్థానిక ఎన్నికలపై పరోక్ష ఫోకస్

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజల సందడి నెలకొని ఉంది. ఈ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు గృహనిర్మాణాల కొరకు ముగ్గులు పోయించే ప్రక్రియలో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు ఫుల్ బిజీలో ఉన్నారు. త్వరలో జరగనున్నట్లుగా చెబుతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకును భద్రం చేసుకునేందుకు ఇందిరమ్మఇళ్ల నిర్మాణాలను తమకు అనుకూలంగా తిరుగులేని అస్త్రాలుగా మలచుకునే ప్రయత్నంలో స్థానిక నాయకులు ఉన్నారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీల సుదీర్ఘ కసరత్తు అనంతరం మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలో కేటాయించిన 669 ఇందిరమ్మ గృహాలకు గాను తొలిదశలో 576 మందికి మంజూరు పత్రాలు జారీ కాగా ఎమ్మెల్యే మురళీనాయక్ ఇటీవల గ్రామాల్లో స్వయంగా పర్యటించి వాటిని లబ్దిదారులకు అందజేసారు. తానే దగ్గరుండి కొంతమంది గృహనిర్మాణాలకు భూమిపూజ చేసారు. ఆ తర్వాత స్థానిక నాయకుల హడావిడి ప్రారంభమైంది. ఏజెన్సీ ప్రాంతాలకు ఎస్టీ కోటా కింద అదనంగా నియోజకవర్గానికి వెయ్యి ఇళ్ల మంజూరు కాగా గూడూరు మండలానికి కూడా 350 ఇళ్ల వరకు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కూడా త్వరలో చేపట్టనున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రక్రియను స్థానిక ఎన్నకల్లో తమకు అనుకూలంగా మలచుకునేందుకు స్థానిక నాయకులు సమాయత్తమవతుండగా ఎమ్మెల్యే కూడా మంజూరు పత్రాల పంపిణి సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న ప్రతి ఒక్కరు స్థానిక ఎన్నకల్లో కాంగ్రెస్‌కే ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరడం గమనార్హం. ఒక దశలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి సభలు కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలుగా తలపించాయన్న పబ్లిక్ వాఖ్యలు కూడా వినిపించాయి. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో కొంతమంది వసూళ్ల కార్యక్రమానికి కూడా దిగుతున్నట్లు గుసగుసలు రాజ్యమేలుతుండగా ఇందిరమ్మ లబ్దిదారుల నుండి



ఎవరైనా డబ్బులు ఆశించినట్లు వినిపిస్తే వారిని నేరుగా జైలుకే పంపిస్తానని ఎమ్మెల్యే బహిరంగంగా హెచ్చరించడం ఈ విషయంలో అనుమానాలకు తావిస్తున్నది. అయితే ఇందిరమ్మ లబ్దిదారుల నుండి మాత్రం ఎలాంటి ఆరోపణలు బయటకు రావడం లేదు. మొత్తానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన ప్రతి లబ్దిదారుడు ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసుకుంటుండగా కాంగ్రెస్‌నాయకులందరు అక్కడ వాలిపోతున్నారు. గూడూరు మండల కేంద్రంలో ఈ హడావిడి వారం రోజులుగా ప్రతి నిత్యం కనిపిస్తున్నది. గూడూరుకు తొలివిడతగా సుమారు 64 గృహాలకు లబ్దిదారుల ఎంపిక జరగగా వారికి మంజూరు పత్రాలు కూడా అందజేసారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో ఆయన టీం మొత్తం ఈ భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొంటు సందడి చేస్తున్నారు. ఒకటి రెండు చోట్ల అధికారులు లాంఛనంగా ఈ భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొనగా మిగతా అన్ని చోట్ల అధికారపార్టీ నాయకుల ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాలు పూర్తి చేస్తున్నారు. తమకు ఇళ్లు మంజూరయ్యాయన్న ఆనందంతో కొంతమంది లబ్దిదారులు భూమిపూజల సందర్భంగా కాంగ్రెస్ నాయకులను కండువాలు కప్పి సన్మానిస్తున్నారు. ఎస్టీ కోటా కింద కూడా మరో 18 గృహాలు గూడూరు పంచాయతి పరిధిలో కేటాయించినట్లు చెపుతుండగా ఆ ఎంపిక ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా ఇందిరమ్మఇళ్ల భూమిపూజ కార్యక్రమాల్లో అక్కడి అధికారపార్టీ నాయకులు పాల్గొని ముందుండి మరీ ముగ్గులు పోయిస్తున్నారు. అయితే కాంగ్రెస్‌పార్టీలోని మరో వర్గం నాయకులు మాత్రం ఈ ప్రక్రియకు దూరంగా ఉండడం కొసమెరుపు!

# అటవీ సంపద సంరక్షణపై అవగాహన

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*

అటవీ సంపద సంరక్షణకు సంబంధించి సమగ్ర పరిశీలనతో పాటు అవగాహన కలిగించే కార్యక్రమాన్ని శనివారం గూడూరు అటవీరేంజ్‌లో నిర్వహించారు. అటవీ సంపదలుగా ఉన్న వృక్షాలు, వన్యప్రాణులు, పక్షులను సంరక్షించుకునే దిశగా అటవీ సిబ్బంది అనుసరించాల్సిన అంశాలపై ఉన్నతాధికారులు పలు సూచనలు జారి చేసే లక్ష్యంతో ఫారెస్టు ట్రెక్కింగ్ పేరుతో తరచుగా ఈ ప్రక్రియ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గూడూరు రెంజిలోని భీమునిపాదం జలపాతం ప్రాంతం నుండి గుంజేడు అడవుల వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర అటవీ అధికారులు, సిబ్బంది శనివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన క్రమంలో ప్రకృతి సిద్దంగా మొక్కల పెరుగుదల, వృక్షాల విస్తరణతో పాటు పక్షులు, వన్యప్రాణుల సంచారాన్ని పరిశీలించారు. ఇందుకు ఖరీదైన ఫోటో కెమెరాతో పాటు బైనాక్యులర్స్‌ను కూడా అధికారులు ఉపయోగించారు. ఈ సందర్భంగా గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్ ట్రెక్కింగ్‌లో పాల్గొన్న అటవీ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. అడవిలో విహరించే రకరకాల పక్షులు, వన్యప్రాణుల స్థావరాలు, వివిధ రకాల వృక్ష సంపదను అటవీ సిబ్బంది గుర్తించే విధంగా ఈ ట్రెక్కి నిర్వహించారు. అదేవిధంగా



వానాకాలం వ్యవసాయసాగు సీజన్ కూడా ప్రారంభమైన నేపథ్యంలో అటవీభూముల ఆక్రమణపై కూడా దృష్టి సారించే అంశం కూడా ఈ ట్రెక్కింగ్ ప్రక్రియలో ఇమిడి ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఈ సంవత్సరం నిధుల లేమి కారణంగా ప్లాంటేషన్ ప్రక్రియ లేకపోయినప్పటికీ ఆ భూములు పోడుకు గురికాకుండా కాపాడుకునే దిశగా అటవీశాఖ ప్రయత్నాలు చేపట్టింది. ఫారెస్టు ట్రెక్కింగ్ కార్యక్రమంలో గూడూరు ఎఫ్ఆర్ఓ సురేష్‌తో పాటు డిఆర్ఓలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ స్కూల్ లో యోగా దినోత్సవం వేడుకలు

*హసన్ పర్తి, జూన్ 21, ప్రభాతవార్త.జూన్ 21*

ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి కేంద్రంలో ఉన్న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లో శనివారం పాఠశాల విద్యార్థులచే యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పెద్దమ్మ సదానందం విద్యార్థులచే వివిధ రకాల ఆసనాలు వేయించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశాడు. సుమారు 700 మంది విద్యార్థులు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొని తమ ఫిట్నెస్ నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి ఆహారపు అలవాట్ల దృష్ట్యా, వాతావరణ కలుషిత పరిస్థితులను తట్టుకోవడానికి ప్రతి రోజు విద్యార్థులు తప్పకుండా వ్యాయామం, యో గా, ఆసనాల వంటి శారీరక, మానసిక శ్రమకు సంబంధించిన పనులు చేయాలని సూచించాడు. తమ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను, దానిని కాపాడుకోవడానికి పాటించాల్సి న నియమాలను వివరించడం జరుగుతుందని తెలిపాడు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది మేధావులు యోగ ప్రాముఖ్యతను గుర్తించి దానిని విశ్వవ్యాప్తం చేయుటకు ప్రయత్నించడం జరుగుతుందని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బద్రీనాథ్ నారాయణ రెడ్డి, కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విహారయాత్ర టూర్ ప్యాకేజ్ గోడపత్రికను, పాంప్లెట్స్ ను ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరిష్

*జూన్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:శనివారం 21/06/2025 రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆధ్వర్యంలో విహార యాత్ర టూర్ ప్యాకేజ్ గోడపత్రిక, మరియు పాంప్లెట్స్ ను ఆవిష్కరించడం జరిగినది. 27/06/2025 రోజున ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని డిపో మేనేజర్ ధరమ్ సింగ్ తెలియజేశారు. టూర్ ప్యాకేజీ కు సంబంధించిన వివరాలను క్రింద టేబుల్ లో ఇచ్చామని ఆ టేబుల్ ని చూసుకొని టూర్ ప్యాకేజీ కు సంబంధించిన పూర్తి వివరాలు చదివి టూర్ వెళ్లే ప్రయాణికులు టికెట్స్ బుక్ చేసుకోవాలని కోరారు. కావున వరంగల్, హనుమకొండ ,కాజీపేట ట్రైసిటికి సంబంధించిన ప్రజలు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరడం జరిగినది. ఈ సమావేశంలో హనుమకొండ డిపో మేనేజర్ బి. ధరమ్ సింగ్, మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# గూడూరులో యోగా దినోత్సవ సందడి

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గూడూరు మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కూడా యోగా దినోత్సవ సందడి చోటు చేసుకుంది. గూడూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఆయుష్‌విభాగం యోగా ఇన్‌స్ట్రక్టర్ దోసపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, నిత్య యోగా సాధకులు హాజరై యోగాసనాలు వేసారు. అదేవిధంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా యోగాడే నిర్వహించగా సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన యోగాడేలో ఆ పాఠశాల విద్యార్థులు యోగాసనాలు ప్రదర్శించారు. కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో కూడా అక్కడి ఉపాధ్యాయుల చొరవతో యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల యోగ ఇన్‌స్ట్రక్టర్లు ఆరోగ్య పరిరక్షణకు యోగ యొక్క ఆవశ్యకతపై అవగాహన కలిగించారు.

# నూతన పైపులైన్ ప్రారంభం

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*



మండలంలోని వెంగంపేట శివారు బోడచక్రుతండాలో మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో నిర్మించిన నూతన పైపులైన్‌ను శనివారం ప్రారంభించారు. అక్కడి మంచినీటి బావి నుండి తండాలోని ఓహెచ్ఎస్ఆర్‌కు అనుసంధానం చేస్తూ ఈ పైపులైన్‌ను నిర్మించారు. ఎమ్మెల్యే మురళీనాయక్ చొరవతో మంజూరైన రూ.లక్ష నిధులతో ఈ పైపులైన్ నిర్మాణం పూర్తి చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ల విష్ణు, బోడ భద్రు, ఉమ్మా, వెంకన్న, రవి, జవహర్, మంజునాథ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో జయశంకర్ వర్థంతి

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్థంతి వేడుకను బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జయశంకర్ పోషించిన కీలక భూమికను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరంగల్ I డిపోలో ప్రగతి చక్రం పురస్కారం

*జూన్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వరంగల్ వన్ డిపోలో ప్రగతి చక్రం పురస్కార కార్యక్రమం డిపో మేనేజర్ పి. అర్పిత అధ్యక్షతన జరిగింది. అందులో భాగంగా డిపో మేనేజర్ అర్పిత తమ తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ మరియు గ్యారేజ్ సిబ్బంది కి ప్రశంసా పత్రములు అందించారు. అవార్డు అందుకున్న వారిని చూసి మిగతా డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ లు కూడా కృషి చేసి డిపో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సమద్, ఆఫీస్ సిబ్బంది మరియు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మనస్సుప్రశాంతంగా ఉండాలంటే యోగాచేయాలి

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, జూన్ 21 (ప్రభాతవార్త) :*



ఆరోగ్యం, మనసు ప్రశాంతంగా ఉండాలంటే యోగా చేయాలని జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ అన్నారు. ఇంటర్నేషనల్ యోగాడే సందర్భంగా జిల్లా న్యాయసేవ అధికార సంస్థ జనగామ హైకోర్టు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశానుసారము జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటర్నేషనల్ యోగాడే ని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగా మాస్టర్ బి.సోమయ్య యోగా వలన ఉపయోగాలు, ఆయుష్ ఎలా పెరుగుతుందని, ప్రతిరోజు యోగా చేయటం వలన అనారోగ్యాలు రావని, హాస్పిటల్‌కు, డాక్టర్ దగ్గరికి పోవాల్సిన పరిస్థితి రాదని అన్నారు. యోగావల్ల మైండ్ రిలాక్స్ అవుతుందన్నారు. యోగా చేయటంవలన అంతా టెన్షన్స్ లేకుండా ఉంటుందన్నారు. ప్రతీరోజు యోగాచేయడం వలన మానసిక ఒత్తిడిని తగ్గించుకొని వర్తమాన కాలంలో జీవించగలమన్నారు. కాగా, ఈరోజు త్రికోణసనము, భద్రాసనము, వజ్రాసనము, భుజంగాసనం, సర్వంగాసనము, హలాసనము ఇలా చాలారకాల ఆసనాలు గురించి దాని యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ తోపాటు సీనియర్ సివిల్ జడ్జ్ ఇ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే.సందీప, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి వెంకట్రామనరసయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వాణిశ్రీ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జనగామ జిల్లాలోని సబ్‌జైల్లో ఇంటర్నేషనల్ యోగాడేని నిర్వహించారు. అక్కడ ఉన్న విచారణలో ఉన్న ఖైదీలతో మాట్లాడుతూ ఆరోగ్యం, మనసు ప్రశాంతంగా ఉండాలంటే యోగా చేయాలన్నారు. జిల్లా అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్, జడ్జ్ కుమారి జి.శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్‌కుమారి కె.సందీప్, జైల్ సూపరింట్ కృష్ణకాంత్, యోగా చేస్తూ అదేవిధంగా విచారణలో ఉన్న ఖైదీలతో కూడా యోగాచేయిస్తూ యోగా వల్లన ఉపయోగాలను తెలియజేశారు.

## జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం

**- ఆరోగ్యమైన జీవితానికి ప్రధాన సూత్రం యోగా**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరూ విధిగా యోగాను అలవాటుచేసుకోవాలని, దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ చేతన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఇందుకోసం యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, యోగాను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం జిల్లా స్థాయిలోనే కాక మండలస్థాయిలో వివిధ ప్రదేశాల్లో పాఠశాలలో, కార్యాలయల్లో కూడా నిర్వహించామన్నారు. నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగాను అలవాటు చేసుకోవాలని, దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని, వయస్సుతో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు, యోగకోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనయానికి యోగ ఎంతో ఉపయోగరం

**నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఆరోగ్యకర జీవనయానానికి యోగ ఎంతో ఉపయోగకరమని, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, ఆయుష్మ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం "యోగా ఫర్ వన్ ఎర్త్ ... వన్ హెల్త్" థీమ్ చేపట్టి నట్లు తెలిపారు. శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి, మంచిని ఆచరిస్తూ, మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాధించేందుకు దివ్యమైన ఆయుధంగా యోగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా మనస్సు అలజడి లేకుండా నిర్మలంగా ప్రశాంతంగా ఉంటుందని, తద్వారా వచ్చే ఆలోచనలతో మరింత ప్రభావవంతంగా ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. యోగా అనేది వ్యాయామం కాదని ,ఇది శరీరానికి ఆరోగ్యానికి, మనసుకు ప్రశాంతతను ఇచ్చే గొప్ప మార్గమని అన్నారు.



నిత్యం యోగా సాధన మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని యోగా చేయడం దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా బలంగా, మానసికంగా నిలకడగా శక్తి వంతంగా ఉంటామని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేసేందుకు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. మనం ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు మన కుటుంబం సంతోషంగా ఉంటుందని, విధుల నిర్వహణలో అంకితభావం అలవడుతుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆయుష్మ వైద్యులు డాక్టర్ తనూజా రాణి, డిపిఓ వీర భద్రయ్య, డీఎస్పీ సంపత్ రావు, ఈడీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

*బయ్యారం,(ప్రభాత వార్త),జూన్ 21.*

పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3 కోట్ల 25 లక్షలతో బాయ్స్ హాస్టల్



భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు, గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు వెయ్యి కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, ఆరు గ్యారెంటీ ల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్రలను అందజేశారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హరిప్రసాద్, సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, రాజయ్య, భూక్యా ప్రవీణ్ నాయక్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ సర్వరోగ నివారిణి

**ఘనంగా జిల్లా కోర్టులో యోగా దినోత్సవ వేడుకలు**

**" జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.**

*మహబూబాబాద్ బ్యూరో (ప్రభాతవార్త, జూన్ 22;*

యోగ సర్వరోగ నివారిణి అని యోగా ద్వారా మానసిక శారీరక రుగ్మతలను రూపుమాపవచ్చు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొనితెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో



ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ మన నిత్యజీవితంలో యోగాభ్యాసనాలు చక్కని ఆరోగ్యంతో పాటు మంచి శరీరాకృతిని ఇస్తాయని "యోగ సర్వరోగ నివారిణిగా" పనిచేస్తుందని తెలియజేశారు. ఈ వేడుకలలో యోగా గురువులు నారాయణ ప్రకాష్, ఉప్పుల శ్రీనివాస్ లు పాల్గొని న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి యోగాసనములు యోగ చేశారు ఈ సందర్భంగా వారు యోగా దినోత్సవం ప్రాముఖ్యతను, యోగాసనములు వేయడం వలన ఆరోగ్యానికి ఒనగూరు ప్రయోజనములు, ఆహార నియమాలు పాటించవలసిన విధానము మొదలైన వాటి గురించి వివరంగా బోధించారుఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వాతి, మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, జిల్లాకోర్టు ప్రభుత్వ న్యాయవాది తొర్రూల నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, కొంపెల్లి వెంకటయ్య, టీఎస్ సి పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి మోబిన్ అహ్మద్, మామిడాల సత్యనారాయణ, ప్రభాకర్, సుభాష్ మొదలైన వారు పాల్గొన్నారు.